లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,125 | పేజీలు -12 | మంగళవారం - 03 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం...

- దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏమిటన్నది తెలియదు: ఇరాన్ సంచలన ప్రకటన
- నెతన్యాహు కార్యాలయంపై ఖైబర్ క్షిపణులతో దాడి చేశామన్న ఇరాన్
- దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని పరిస్థితిపై సస్పెన్స్
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే విరుచుకుపడుతున్నామన్న ఐఆర్‌జీసీ
- గల్ఫ్ దేశాల్లోనూ దాడుల మోత.. 555కు చేరిన ఇరాన్ మృతుల సంఖ్య



ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర పోరు సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకోగా, పరిస్థితి ఊహించని మలుపులు తిరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి మిగతా..2లో

## ప్లాన్ మార్చిన ఇరాన్... గల్ఫ్ దేశాల నగరాల్లో బాంబుల మోత



దుబాయ్ సహా గల్ఫ్ ప్రధాన నగరాల్లో పేలుళ్ల శబ్దాలు

# పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతంగా పనిచేయాలి

### ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీఏసీల సంయుక్త భేటీకి రాహుల్ గాంధీ
- డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరంలో పాల్గొని దిశానిర్దేశం
- తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై ప్రధానంగా చర్చ
- అభ్యర్థుల ఎంపికపై కసరత్తు.. రేసులో పలువురు సీనియర్ నేతలు
- రెండు సీట్లు గెలుచుకోవడంపై ధీమాతో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ, ఏపీ కాంగ్రెస్ పార్టీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ) సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వికారాబాద్‌లోని ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఈ సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత బలోపేతం, ముఖ్యంగా తెలంగాణలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై ఈ పర్యటనలో ప్రధానంగా చర్చలు జరిగాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మిగతా..2లో



## పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24X7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది
- 3 ప్రస్తుత ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు

## అతిపెద్ద సౌదీ ఆయిల్ రిఫైనరీపై దాడి.. ప్రపంచ వ్యాప్తంగా పెట్రోలియం ధరలు పెరిగే అవకాశం



- ఆరాంకో చమురుశుద్ధి కర్మాగారంపై ఇరాన్ దాడి
- దాడి కారణంగా కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేసిన అరాంకో
- 13 శాతం పెరిగిన బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర




## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి

- యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన
- విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ప్రయాణికులు
- కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచన
- బాధితుల కోసం కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి

అమరావతి: మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా మిగతా..2లో

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

### ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!



- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం
- తమిళనాడులోనూ మూడు నెలల పాటు ఎండల తీవ్రత

అమరావతి/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల వరకు (ఎంఏఎం సీజన్... మార్చి-ఏప్రిల్-మే) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. మిగతా..2లో

## పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన

- భారత్ ఎప్పుడూ శాంతికి కట్టుబడి ఉంటుందన్న మోదీ
- దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలనేది మన దేశ విధానమని వ్యాఖ్య
- పశ్చిమాసియా దేశాలలో ఉన్న మన పౌరుల భద్రతపై కేంద్ర అప్రమత్తంగా ఉందన్న ప్రధాని



ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మిగతా..2లో

## పాకిస్థాన్ కీలక సైనిక స్థావరాలపై ఆఫ్ఘనిస్థాన్ వైమానిక దాడులు



ఆపరేషన్ సిందూర్ సమయంలో ధ్వంసమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరంపై కూడా ఆఫ్ఘన్ దాడి క్వెట్టా, ఖైబర్ పఖ్తూన్ఖ్వాలోని కీలక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడి

# ప్రజల్లో 90 శాతం సంతృప్తి ఉండాల్సిందే

### ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80-90 శాతం సంతృప్తి ఉండాలి

- దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్స్ మరమ్మతులకు ఆదేశం
- బాణసంచా ప్రమాదాల నివారణపై శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలని సూచన
- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు



అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు. మిగతా..2లో

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం

### కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్



- గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారన్న బండి సంజయ్
- తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరిక
- మూటల కోసమే రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని విమర్శ

## డీఎంకే తరపున రోజా ప్రచారం..

### చంద్రబాబుపై విమర్శలు



- స్టాలిన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రోజా
- డీఎంకే పాలనపై ప్రశంసల జల్లు
- స్టాలిన్‌ను మళ్లీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లకు పిలుపు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్





ఖమ్మం:(లోకల్ గైడ్)ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు కూసుమంచిలో ఘనంగా ఇఫ్తార్ విందుమత సామరస్యానికి, సోదరభావానికి ఇఫ్తార్ విందులు వేదికలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మంత్రి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖభరస్తాను పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన. ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ మార్చి 2 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ





నందు గల ముస్లిం మైనారిటీల ఖభరస్తానులి పారిశుధ్య పనులను సందర్శించిన శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు.రంజాన్ పర్వదినం వరకు పరిసరాలు పరిశుభ్రంగా చేసి ఇవాలని సూచించారు..వారితోపాటు కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు..

# రికార్డులో ఉన్నది వ్రాసివ్వడం లేదని ప్రజావాణిలో పిర్యాదు.




జడ్చర్ల మార్చ్ 2 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజక వర్గం రాజాపుర్ గ్రామ పంచాయతీ లోని 6వ వార్డులో గల ఇంటి నెంబర్ 5-30 కి సంబంధించిన స్తల దృవీకరణ పత్రం ఇవ్వాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని కోరగా, తాను ఎవరి పేరు లేదని రాసిస్తాననడం సరి కాదని, రికార్డులో భూత్పూర్ అని ఉంది అని భుత్పూర్ అనే పేరునే వ్రాసి ఇవ్వాలని కోరగా,పంచాయతీ కార్యదర్శి నిర్లక్షం వహిస్తున్నారని, ఈ విషయం పై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి కి స్థలం యజమాని బుత్పూర్ రవీందర్ రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగింది.

# మాదారం లో మాస్ లైన్ అత్యవసర సమావేశం

-చిన్న చిన్న తప్పిద్దాలు జరగటం సహజం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ , ఫిబ్రవరి 2 : సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ సెక్రటేరియట్ సభ్యులు గూగుల్ తేజ నాయక్, మండల నాయకులు పులకాం సత్తిరెడ్డి, సక్రు, రావుల నాగేశ్వరరావు ఉద్యమ అవసరాల రీత్యా ప్రజలను కలుస్తున్నాం. ఈ సందర్భంలో మాదారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మాదారం కు చెందిన వేముల వీరన్న, కోయిల శ్రీను పేరుతో వారు వారు మా పార్టీ సంబంధం లేదని అక్రమంగా తిరుగుతున్నారని గ్రూపులో సమాచారం పెట్టడం జరిగింది. ఈ విషయం పార్టీ డివిజన్ మండల నాయకత్వం మాదారం గ్రామంలో సమావేశం నిర్వహించి గ్రూపులో వచ్చిన ప్రకటన మా పార్టీ సభ్యుల మధ్య సమాచార లోపం సమన్వయ లోపం వల్ల వచ్చిందని పార్టీ గుర్తించింది. మాదారం గ్రామంలో ప్రజలను కలిసే వాళ్ళని మా పార్టీ కూడా మా పార్టీ నిర్ణయం ప్రకారమే అవసరాలు రీచ్ అని కలిశారు, ఈ సమస్యను మా కమిటీలలో పరిష్కరించుకున్నాము. అలాగే మాదారం గ్రామ శాఖ రద్దు చేస్తున్నట్లు కూడా మరో ప్రకటన గ్రూపుల్లో తిరిగింది మాదారంలో మా గ్రామ శాఖ రద్దు కాలేదు కామ్రేడ్ పులకాని సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కామేపల్లి కారేపల్లి సంయుక్త మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, కోలేటి నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, జిల్లా నాయకులు కే. శ్రీనివాస్, డివిజన్ నాయకులు కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్, డివిజన్ సెక్రటేరియట్ సభ్యులు తేజ నాయక్, బిక్కసాని భాస్కర్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుబ్బతండ పంచాయతీలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

-సర్పంచ్ మత్రు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : సింగరేణి మండల పరిధిలోని దుబ్బతండ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు సోమవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఆంగోత్ మత్రు పార పట్టి పనులను ప్రారంభించీ మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహదపడుతుందని, కూలీలు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని కోరారు.గ్రామంలో రహదారుల మరమ్మత్తులు, చెరువుల శుభ్రత, కాలువల నిర్మాణం, చెట్లు నాటడం వంటి అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులు గ్రామ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఉపయోగపడతాయని చెప్పారు.వేసవి తీవ్రత దృష్ట్యా పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని అధికారులను అదేశించీనాడు. కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పనులు నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని, గ్రామ ప్రజలందరూ కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

# 10:40 గంటలు దాటిన ప్రారంభం కానీ ఒరియంటేశన్ శిక్షణా కార్యక్రమం

కార్య క్రమానికి అధికారులు ఇంకా రాలేదని ఆవేదన వ్యక్తం చేసిన వార్డు సభ్యులు.



జడ్చర్ల మార్చ్ 2 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజక వర్గం రాజపూర్ మండల కేంద్రము లోని రైతు వేదికలో సోమవారం ఉదయం 10 గంటలకు నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఒరియంటేషన్ పై శిక్షణా కార్యక్రమం 10 గంటలకు ప్రారంభం కానుందని అధికారులు చెప్పడం తో, శిక్షణా కార్య క్రమానికి 10 గంటలకు వార్డు సభ్యులు అందరూ చేరుకున్నారు. 10:40 గంటలు దాటిన ఒక్క అధికారి కూడా శిక్షణా కార్యక్రమానికి రాలేదని వార్డు సభ్యులు అందరూ వారి వారి ఆవేదనను వ్యక్తం చేశారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల మార్చ్ 2 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజక వర్గం రాజాపూరు మండల పరిధిలోని చొక్కం పేట గ్రామ పంచాయతీ కి చెందిన బోయ చిన్న వీరయ్య (68) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు.ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించొడు అభిమన్యు రెడ్డి కి తెలుపగా, ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు ఆంజనేయులు,మాజీ సర్పంచ్ మంచాల కృష్ణయ్య,ఉప సర్పంచ్ మంచాల రాజు,మాజీ ఉప సర్పంచ్ బోయ నీలమ్మ,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి,అమీర్,బోయ వీరాస్వామి,బోయ చెన్నయ్య, నత్తి చెన్నయ్య,మంగలి గణేష్,గ్రామస్తులు ,మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత కాలంలో ఉరుములు, మెరుపుల ప్రభావం దృష్ట్యా విద్యుత్ వ్యవస్థ రక్షణకు ముందస్తు చర్యలు లైట్నింగ్ అరెస్టర్ల ఏర్పాటు



ఖమ్మం లోకల్ గైడ్ :ప్రస్తుతం వాతావరణ మార్పుల ప్రభావంతో అకాల వర్షాలు, ఉరుములు, మెరుపులు సంభవించే పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో విద్యుత్ వ్యవస్థ రక్షణకు ప్రత్యేక ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాస చారి తెలిపారు.విద్యుత్ లైన్లు, పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు, 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మరియు ఇతర పరికరాలకు మెరుపు పిడుగుల కారణంగా నష్టం కలగకుండా ఉండేందుకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రమాద సూచిక ప్రాంతాలను గుర్తించి లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఖమ్మం సర్కిల్ పరిధిలో మొత్తం 109 లైట్నింగ్ అరెస్టర్లు అమర్చినట్లు వెల్లడించారు. ఇంకా అవసరమైన ప్రాంతాల్లో సాంకేతిక సర్వే నిర్వహించి అదనపు ఏర్పాటు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.లైట్నింగ్ అరెస్టర్ అనేది మెరుపు పిడుగు వల్ల ఉత్పన్నమయ్యే అధిక వోల్టేజ్‌ను భూమిలోకి సురక్షితంగా మళ్లించే రక్షణ పరికరం. ఈ పరికరాల ఏర్పాటు ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్‌గియర్ పరికరాలు, ఇన్సులేటర్లు మరియు ఇతర విద్యుత్ యంత్రాంగం రక్షితంగా ఉండి, ఆకస్మిక బ్రేక్‌డౌన్లు మరియు సరఫరా అంతరాయాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు.ముందస్తు చర్యల భాగంగా, అన్ని సబ్‌స్టేషన్లలో ఎర్తింగ్ వ్యవస్థ తనిఖీలు, ఫీడర్ల లైన్ పట్రోలింగ్, దెబ్బతిన్న ఇన్సులేటర్ల మార్పిడి, లూజ్ కనెక్షన్ల సరిదిద్దడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదనంగా, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు, అవసరమైన ఓ & ఎం (ా&వీ) సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.వినియోగదారులు కూడా ఈ కాలంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి విద్యుత్ పరికరాలకు సర్జ్ ప్రొటెక్టర్లు వినియోగించడం, మెరుపు సమయంలో అవసరం లేని పరికరాలను ఆఫ్ చేయడం, తడి చేతులతో స్విచ్‌లు లేదా ప్లగ్ పాయింట్లను తాకకపోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడి కనిపించినా లేదా ప్రమాద సూచిక పరిస్థితులు గమనించినా వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు నాణ్యమైన, నిరంతర మరియు భద్రమైన విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, ముందస్తు చర్యల ద్వారా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాస చారి తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన--- మేయర్



ఖమ్మం :లోకల్ గైడ్ :కార్పొరేషన్ కార్యాలయం నందు ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ, పాల్గొని స్వయంగాదరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై నగరంలోని పలువురు పౌరులు తమ వినతిపత్రాలను మేయర్ కి అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం: లోకల్ గైడ్:విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలిగత సంవత్సరాల ప్రశ్నా పత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలిపదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖమ్మం,ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు. మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో, అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు.విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్పర్సన్ ను సన్మానించిన లయన్స్ క్లబ్ 320ఈ గవర్నర్..



ఖమ్మం /వైరా:లోకల్ గైడ్ :ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్టిక్ 320 ఈ గవర్నర్ మదన్మోహన్ రేపాల ఆధ్వర్యంలో ఆదివారం వైరాలోని మున్సిపాలిటీ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్ రేపాల మాట్లాడుతూ పట్టణ ప్రజలు కౌన్సిలర్లు సహకారాలతో పట్టణ సమస్యలు పరిష్కరించడం పాటు మౌలిక వసతులు కల్పించాలని పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్ది ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రువరలక్ష్మిశ్యాంబాబు, దంపతులను సన్మానించారు లయన్ లేడీ విజయలక్ష్మి విడిజీ 1లయన్ , కేవీ ప్రసాద్, విడిజీ 2 కోడ్ సతీష్ కుమార్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ యానాల మోహన్ రెడ్డి యరాల ప్రభాకర్ రెడ్డి డిసిఎస్ రామకృష్ణ చిలుకూరి, డిసిటి అశోక్ రెడ్డి గట్టుపల్లి, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా నాయకులు శ్రీకాంత్ తోటకూర గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా పుల్లారావు సెక్రటరీ గంగవరపు కిషన్ పలువురు పాల్గొన్నారు.

# స్వామి వారి కల్యాణమహోత్సవం కన్నులపండుగగా



ఖమ్మం జిల్లా,కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : కారేపల్లి మండల కేంద్రంలోని సంత ప్రాంగణం లో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి మూలవిరాట్ కు పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ దేవస్థానం చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అడ్డగోడ ఐలయ్య ధర్మపత్ని ఉమారాణి, కుమారుడు శ్రీనివాస్ లు అందించడం జరిగింది. అడ్డగోడ ఐలయ్య కు ఆలయ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమం లో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ ), ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిన్నారుల కేరింతలతో హోలీ సంబరం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామం లోనీ అంగన్వాడీ సెంటర్ లో చిన్నారుల కేరితలా నడుమ హోలీ సంబరాలు సంతోషం గా జరుపుకున్నారు. ఈ సందర్బంగా అంగన్వాడీ సూపర్ వైజర్ దేవేంద్ర మాట్లాడుతూ చిన్న పిల్లల మొఖల్లో సంతోషం చూస్తుంటే చాలా సంతోషం గా ఉందాని వారు ఒక్కరికీ ఒక్కరు రంగులు పూసుకుంటుంటే చూడటానికి కన్నులు సరిపోవడం లేదని... పిల్లలు ఎంతో సంతోషం తో కేరింతలతో ఆనందంగా జరుపుకోవడం జరిగింది అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ ఇ.విజయ కుమారి, బి. లక్ష్మి, ఎస్. నాగమణి మరియు అంగన్వాడీ ఆయాలు షేక్. మహిముద, నందిని, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయిల్ ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించండి

-సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 2 : కారేపల్లి మండల కేంద్రంలోని గల హెడ్ కోటర్ నుండి ప్రకటన విడుదల చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కారేపల్లి కామేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ మాట్లాడుతూ ... గత మూడు రోజులుగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సంయుక్తంగా ఫైటర్ జట్లతో క్ష పనుల వర్షం ఎడతెరిపి లేకుండా కురిపిస్తుంది ఈ లక్ష దాడులతో ఇరాన్ అధినేత కు మేని లో పావు రక్షణ మంత్రి సైన్య అధిపతి తదితరులు మరణించారు. ఈ దాడులు అతి అంత దుర్మార్గమైన ఫాసిస్టు విద్య దాడులుగా భావిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుంది. వందల చోట్ల లక్ష్యాలపై ఏకకాలంలో దాడులు జరగదు హాస్పిటల్లో పౌరులు స్కూల్లో పిల్లలు అనేక మంది పౌరులు వందల మంది చనిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడుల ఫలితంగా గల్ఫ్ పరిమాణాలకు అమెరికా ఇజ్రాయిల్ బాధ్యత వహించాల్సి ఉంటుంది, ఎత్తుకు రావడం దానిని నేపథ్యముతో ఇరాన్ పై దాడులతో విరుచుకు పడడం అమెరికా ఫాసిజం పర కష్టాలకు చేరింది. ఈ అమెరికా యుద్ధ ఫాసిస్ట్ చర్యలను ఐక్యరాజ్యసమితి ప్రపంచ మాయ స్థానాలు ప్రపంచ పౌర సమాజం అమెరికా ఇజ్రాయిల్ బోనులో నిలబెట్టవలసి ఉంటుంది. ఈ యుద్ధ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయిల్ పర్యటనలోనూ వారి ఆలింగాణ ఆమానుష యుద్ధాన్ని ఖండించాల్సి ఉంటుంది, శాంతికి నడుము కట్టవలసిన ఉంటుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భావిస్తుందని ధ్వజం ఎత్తారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,లోకల్ గైడ్ :-ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కొణిజెర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.నేలకొండపల్లి మండలం ముతాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, నేలకొండపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేట కలెక్టరేట్ లో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావుకు ఘన నివాళి



నారాయణపేట మార్చి 2:లోకల్ గైడ్ :- దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలోసోమవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి శ్రీ పాద రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం ఆయన మాట్లా డుతూశాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీ యుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజా స్వామ్య విలువలను కాపా డడంలో విశిష్ట పాత్ర పోషిం చారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయం తిని నిర్వహించడం గౌరవక రమైన విషయమని పేర్కొన్నా రు.దుద్దిళ్ల శ్రీపాద రావు 02 మార్చి 1935న జయ శంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించా రనీ, కాగా విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో శ్రీ పాద రావు చురుకుగాపాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారన్నారు.తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన మంథని నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా బాధ్య తలు స్వీకరించి విశిష్ట సేవలందించారనీ చెప్పారు.స్పీకర్ గా ఆయన నిష్పాక్షి కత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభా వంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిం చారన్నారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారని, సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు.గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కా రంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు.1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వా మ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తా యన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, డిపిఆర్ఓ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డిపిఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేట పరిశుభ్రతకు అందరూ సహకరించాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

4వ వార్డులో మార్నింగ్ వాక్



నారాయణపేట మార్చి 2లోకల్ గైడ్ :-: నారాయణపేట పట్టణ పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా భర్త కే.సత్యయాదవ్ ప్రజలను కోరారు.సోమవారం ఉదయం పట్టణంలోని 4వ వార్డులో ఆయన మార్నింగ్ వాక్ చేశారు.మున్సిపల్ జవాన్లతో వార్డులో పేరుకుపోయిన చెత్తను,డ్రైనేజీలు శుభ్రం చేయించారు.అలాగే వార్డులో కలియతిరిగుతూ రోడ్లపై వేసిన చెత్తను చూసి మహిళలతో మాట్లాడుతూ చెత్తను రోడ్డుపై వేయవద్దని మున్సిపాలిటీ ట్రాక్టర్ లోనే వేసి సహకరించాలని కోరారు.పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాదరావుకు పోలీసుల ఘన నివాళి




నారాయణపేట మార్చి 2:లోకల్ గైడ్ :-నారాయణపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమాలలో భాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లా డుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు సౌమ్య మనస్తత్వం గల నాయకుడిగా ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టనష్టాల్లో భాగస్వామ్యులై ప్రజానా యకునిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. స్పీకర్గా పనిచేసిన సమయంలో ఆయన నిజాయితీ, నిరాడంబరత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్ భాస్కర్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్ లాల్, ఎస్సైలు పురుషోత్తం, ఆర్ఎస్ఐ శ్వేత, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,.

హోళీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో, ఇతరులకు హాని కలిగించకుండా జరుపుకోవాలి .

మహిళల భద్రతకు ప్రత్యేక నిఘా షీ టీమ్‌ల ముమ్మర పహారా.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగింపు ఉల్లంఘనలపై కఠిన చర్యలు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 2. (లోకల్ గైడ్).మంగళవారం నిర్వహించుకోనున్న హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శు భాకాంక్షలు తెలిపుతూ,హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం జిల్లాలో షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా మోహరింపజేసి, ప్రధాన కూడళ్లలో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.పండుగ వేళ ఎవరైనా గొడవలు సృష్టించినా, అసత్య ప్రచారం చేసినా, సామాజిక మాధ్యమాల ద్వారా అపోహలు వ్యాప్తి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి, పరస్పర గౌరవంతో, సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు.

## దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, మార్చి -02::లోకల్ గైడ్ :దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు.కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి. మల్లేశ్వరి, పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా, సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి. అంజమ్మ, వైద్య, ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు రాజ్యసభ కేటాయించాలి - ఎమ్మార్పీఎస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 2. (లోకల్ గైడ్)తెలంగాణలో త్వరలో భర్తీ చేయనున్న రెండు రాజ్యసభ పదవులలో మాదిగలకు ఒకటి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేశ్ మాదిగ లు సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి మాదిగల పట్ల నిర్లక్ష్యంగా, సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. శాసనసభ ఎన్నికలు పూర్తయిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మూడు ఎస్సీ రిజర్వేషన్లు ఉంటే అందులో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వకుండా అణచివేశారని విమర్శించారు. ఆ తర్వాత మరో మూడు శాసనమండలి పోస్టులు భర్తీ చేయగా వాటిల్లో కూడ మాల సామాజిక వర్గానికి ఒక సీటు కేటాయించారు కానీ మాదిగలకు కనీసం న్యాయం చేయలేకపోయారని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన కార్పొరేషన్, పార్టీ పదవుల్లో కూడా మాదిగ సామాజిక వర్గానికి సరైన న్యాయం చేయలేదని వారు అన్నారు. మాదిగలకు పెద్దన్నను, రాజకీయ జీవితానికి ప్రధాన కారణం మాదిగలే అని పదేపదే చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ జనాభా కలిగిన మాదిగలకు అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహం మాదిగలు ఎప్పుడు మర్చిపోరని హెచ్చరించారు. రాజ్యసభ సీటు కేటాయించకుండా మాదిగలకు మోసం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజకీయంగా భూస్థాపితం చేస్తామని వారి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జ దేవయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మాసారం వెంకన్న మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు పెరిక శ్రీను, జిల్లా నాయకులు జలంధర్ బొజ్జ చంటి, బిపంగి యాదయ్య, లతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ ఈ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి మార్చి 02: తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కామారెడ్డి సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వర్కర్ల ను సంస్థలో విలీనం చేసుకోవాలని ఈరోజు లంచ్ అవర్ లో ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ మన కంపెనీ పరిధిలో పని చేస్తున్నటువంటి కార్మికులు 1607 మంది ఉండేది ఇప్పుడు కొందరు చనిపోగా కొందరు అంగవైకల్యం చెందాగా మిగిలిన వారు దాదాపు 1500 మంది ఉన్నారు వీరిని మన కంపెనీ పరిధిలో విలీనం చేసుకోవాలని కోరుతున్నాము. గతంలో కట్టర్ గా పనిచేస్తున్న వాళ్లను 2017లో ం+ూణ-జూ లో ఆర్టిజన్లుగా గుర్తించారు. కానీ ం+ చీూణజూ లో పని చేస్తున్న కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించలేదు. కావున ం+చీూణజూ లో పని చేస్తున్నటువంటి కార్మికులను సంస్థలో విలీనం చేసుకొవాలని కోరుచున్నాము. ఈ కార్మికులు అందరూ మన ప్రభుత్వంపై మరియు మన కంపెనీ పై కొండంత ఆశ పెట్టుకున్నారు. ఎందుకంటె గతంలో ఈ విద్యుత్ సంస్థలో 1998 సంవత్సరంలో ఉన్న విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ ని కాంట్రాక్టు కార్మికులుగా 2002 సంవత్సరంలో బి.పి.ఎం.ఎస్. నెం. 36-37 ప్రకారము కాంట్రాక్ట్ జూనియర్ లైన్మెన్ గా విలీనం చేసుకున్నారు. ఆ తర్వాత 2006 సంవత్సరంలో 7114 జె.ఎల్.ఎం. పోస్టులు నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ పోస్టులన్ని సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతోనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశాము. ఈ మేరకు ఇచ్చిన నోటిఫికేషన్ కూడా రద్దు చేయాలని సంస్థలు పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో నింపాలని, 7114 జె.ఎల్.ఎం. పోస్టులు భర్తీ చేయాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత నేత డాక్టర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గారు ఆదేశించినారు. అట్టి ఆదేశాల మేరకు అప్పటి ట్రాన్స్కో సి.యం.డి. శ్రీమతి రేచల్ చటర్జీ, ఐ. ఎ. ఎస్. గారు 7114 జె.ఎల్.యం. పోస్టులు కాంట్రాక్టు కార్మికులతో భర్తీ చేశారు. కావున విద్యుత్ సంస్థలో ప్రాణాలకు తెగించి పని చేస్తున్నటువంటి కార్మికులను మన ప్రజా ప్రభుత్వం ఈ సంస్థలో విలీనం చేసుకొనే విధంగా చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ం+చీూణజూ కంపెనీ కమిటీగా మనవి చేయుచున్నాము. ఈ ధర్నాలో పాల్గొన్న రవి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రవి మోహన్ జిల్లా సెక్రెటరీ జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్ సునీల్ గౌడ్ రాఘవ చారి దావీద్ రాజు డివిజన్ కమిటీ సభ్యులు, కార్మికులు అశోకు తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు

ప్రతి శాఖ ప్రాధాన్యతగా తీసుకోవాలి

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల కార్యాచరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి -02:లోకల్ గైడ్ :పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి పాలన కార్యాచరణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు.పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై సంపూర్ణ వివరాలను తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్స హించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంటి పై కప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే ఇంటి యజమానులకు సబ్సిడీ ఇస్తున్నదని అన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడంతో ప్రయోజనం కలుగుతుందని, అవసరమైన వారు .పీఎంసూర్యాఘర్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఇంటిపై 1 కిలో వాట్ సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్ ఏర్పాటుకు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ ఏర్పాటుకు 78 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, మిగిలిన నిధులు బ్యాంకు లోన్ ద్వారా సమకూర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగానే తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతుందని, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికకార్యాచరణలో మున్సిపల్, పంచాయతీ శాఖలతో పాటు అన్ని శాఖలు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అప్ డేట్ వివరాలు ఎప్పటికప్పుడు గూగుల్ షీట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# శానిటైజర్ వర్కర్ల మీద సూపర్వైజర్ అంటూ దౌర్జన్యం చేస్తున్న స్వర్ణలత.

### హాస్పటల్ సూపర్డెంట్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం.

### చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు మెమరాండం.



మిర్యాలగూడ మార్చి 2 (లోకల్ గైడ్ తెలంగాణ )భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటైజర్ వర్కర్స్ గా గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ లు వెయ్యి రూపాయల నుండి జీతం తీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు వారు ఇప్పటికీ కనీస వేతనం లేకున్నా రోజుకు 300 రూపాయలు కూలి పడిన హాస్పిటల్లో పనిచేస్తూ శానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్ లో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు కనీసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కులాలను చూడకుండా గత రెండు నెలల నుండి నర్సుగా పనిచేయవలసినటువంటి స్వర్ణలత శాని టీజర్ వర్కర్ల మీద సూపర్వైజర్ అంటూ వర్కర్లను బాగా ఇబ్బందులకు గురిచేస్తుంది ఇట్టి విషయాన్ని సూపర్డెంట్ దృష్టికి తీసుకుని పోయినారు సూపర్డెంట్ కూడా స్వర్ణలత చెప్పింది వినాలని ఇష్టముంటే పని చేయండి లేకపోతే పొండి అని ఇబ్బందులకు గురి చేస్తున్నారు నర్సుగా పనిచేయాల్సినటువంటి స్వర్ణలత నేను డిసిహెచ్ బంధువుని నన్ను ఎవరు ఏమి చేయలేరు మీ ఇష్టం ఉంటే పని చేయండి లేకుంటే ఎల్లిపోరి అని ఆమె నోటికి ఎంత మాట వస్తే అంత బూతులు తిడుతున్న వారన్నారు కనీసం పనిచేసే వర్కర్లకు వయసు కూడా స్వర్ణలత మర్యాద ఇవ్వట్లేదని అంతేకాకుండా పనిచేసే వర్కర్ల దగ్గరికి పోయి వారి దగ్గర చీపిరి తో ఊడుస్తున్న వారి చేతిలో ఏమి ఉన్నా కాలుతో తన్నుతున్నది వారన్నారు ఆఫ్.వారి సెలవులు తీసుకోవాలని ఆమెని అడిగితే నా ఇష్టం వచ్చినప్పుడు నేను ఇస్తాను కానీ మీరు అనుకున్నప్పుడు నేను సెలవులు ఇవ్వను అని బెదిరిస్తున్నది వారన్నారు నువ్వు ఎక్కువ తక్కువ మాట్లాడితే నీ ఆధార్ కార్డు తీసుకుని రండి మీకు వయసు ఎక్కువ ఉన్నదా లేదా అని వర్కర్లను భయభ్రాంతులకు గురిచేస్తుంది మీకు వయసు ఎక్కువ ఉంటే మిమ్మల్ని అందరిని తీసేస్తానని బెదిరిస్తున్నది ఈ విషయాన్ని వర్కర్లు చెప్పుకోలేక మానసిక శోభను అనుభవిస్తున్నారని స్వర్ణలత నర్సు పేషెంట్ల కు ట్రీట్మెంట్ వదిలిపెట్టి ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ మీద అడ్మిషన్ చేస్తూ అందరిని ఇక్కడి నుండి పంపించాలని ఆమె ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి ఇప్పటికే సూపర్వైజర్ గా పని చేసిన నాగయ్య ఆమె టార్చర్ తట్టుకోలేక అందులోనుండి వెళ్లిపోయినాడు అని వారన్నారు చాలా జూనియర్ గా ఉన్న నాగరాజును ఆమె కింద పనికి పెట్టుకుని ఆయన చెప్పిన మాయ మాటలు విని మిగతా వారిని కూడా అదే విధంగా పంపించాలని స్వర్ణలత నర్సు ప్రయత్నం కొనసాగిస్తుంది ఇట్టి విషయాన్ని వైద్య విధాన పరిషత్ కోటి హైదరాబాద్ వారు మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వచ్చి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి అందులో పని చేస్తున్న ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ కాపాడాలని వారన్నారు సబ్ కలెక్టర్ కి మెమోరండం ఇచ్చిన వారిలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న పెళ్లి రామలింగం మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, ఎస్కే షమీం, సాలె, జగన్, ఎస్కే రహీం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు 89వ. జయంతి వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 2. (లోకల్ గైడ్).ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య తరపున ఆర్కే పురం లోని భావన రెసిడెన్సి లో శ్రీపాద రావు కి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలయ కమిటీ చైర్మన్ తలాటి రమేష్ నేత, డైరెక్టర్ సాయికుమార్ ,తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు, ఉప కోశాధికారి గూడ రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శి గూడ జయరాం, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, ఆర్. బి. రాములు తదితరులు పాల్గొన్నారు

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం.

జిల్లా ఎస్పీ నితికా పంత్.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభాపతి దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నితికా పంత్ సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు దుద్దిల్ల శ్రీపాదరావు శాసనసభ్యుడిగా,సభాపతిగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సభను నిష్పక్షపాతంగా,గౌరవప్రదంగా నడిపి అధికార విపక్షాలకు సమాన న్యాయం చేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. శాసనసభ గౌరవం,నియమావళి పటిష్టతకు ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని తెలిపారు. ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా ప్రస్తావిస్తు,సరళ జీవనం విలువల రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన నేతగా ఆయన చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ వామన మూర్తి,స్పెషల్ బ్రాంచ్ సిఐ సతీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై పిల్లలకు వ్యాసరచన పోటీ.




మిర్యాలగూడ మార్చి 2 (లోకల్ గైడ్,తెలంగాణ) ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాపుర జడ్.పి.హెచ్.ఎస్ యు యం మిర్యాలగూడ నందు సిడిపిఓ రేఖల మమత మేడం ఆదేశాల మేరకుబేటీ బచ్చావో బేటి పడవోలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా బాల్య వివాహల పై పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించారు పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు అందజేశారు కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ...ఆడపిల్లలకు 18సంవత్సరాలు మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యేంత వరకు వివాహలు చేయరాదాని అలా



చేసిన వివాహలను బాల్య వివాహాలు అంటరాని అలాంటి బాల్యవివాహాలకు పాల్పడిన వారికీ చట్ట పరమైన శిక్ష లకు అర్హులు అవుతారని ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి. ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయగలరు అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదు అని తెలియజేశరూ టోల్ ఫ్రీ నెంబర్, 1098 100 లకు కాల్ చేసి తెలియపరచాలని గుడ్ టచ్ & బ్యాడ్ టచ్ ఆడపిల్లల చదువు గురించి ఆడపిల్లల భద్రత గురించి అక్రమ దత్తత గురించి డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదు అని అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరికీ ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె నాగమణి జడ్.పి.హెచ్.ఎస్ యు యం, ఏ.హెచ్.ఎం, రభియా స్కూల్ స్టాఫ్అంగన్వాడీ టీచర్స్ పి. కవిత ఎండి.రషీదాబేగం,స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కేఎన్ఎం వృక్ష శాస్త్రం అధ్యాపకురాలు రావుల స్వప్నకు డాక్టరేట్.



మిర్యాలగూడ మార్చి 2 (లోకల్ గైడ్ తెలంగాణ)కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత నాలుగు సంవత్సరాలుగా వృక్ష శాస్త్రం అధ్యాపకురాలుగా కొనసాగుతున్న రావుల స్వప్న కి రాజస్థాన్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమైన శ్రీ జగదీష్ ప్రసాద్ జబర్మల్ తిబ్రేవాలా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ రావుల స్వప్న డాక్టర్ దినేష్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ స్పెషల్ స్పీసిస్ అవైలబుల్ ఇన్ నేచర్ అండ్ దేర్ ఇంపాక్ట్ ఆన్ డిక్రీజింగ్ ఎయిర్ పొల్యూటెన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం పైన పరిశోధన నిర్వహించి డాక్టరేట్ పట్టాను పొందారు. డాక్టర్ రావుల స్వప్న గత 17 సంవత్సరాలుగా వృక్ష శాస్త్రంలో తెలంగాణలోని వివిధ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్రం అధ్యాపకురాలుగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగింది. విద్యా బోధనలోనే కాకుండా తను విద్యార్థి జీవితంలో కూడా అన్ని తరగతులలో ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్ కలిగిన స్టూడెంట్ గా రావుల స్వప్న నిలిచేవారు. రావుల స్వప్న కుటుంబంలో కూడా తన భర్త పసుల పురుషోత్తం కూడా మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా మోడల్ స్కూల్స్ లో ఉద్యోగం కొనసాగిస్తున్నారు. భార్యాభర్తలు ఇరువురు ఉపాధ్యాయ వృత్తికి అంకితమై పని చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రావుల స్వప్న మాట్లాడుతూ తాను డాక్టరేట్ పొందే విధంగా నాకు పూర్తి సహాయ సహకారాలు అందించిన నా తల్లిదండ్రులు రావుల పాపయ్య, కృష్ణవేణి మరియు నా భర్త పసుల పురుషోత్తం తోటి అధ్యాపకుల ప్రోత్సాహం వల్లనే నేను ఇది సాధించగలిగాను అని తెలియజేశారు. డాక్టర్ రావుల స్వప్నకు డాక్టర్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎం భీమార్జునారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతేకాక కళాశాలలోని అధ్యాపకులు ఈ విధంగా డాక్టర్లు సాధించినట్లయితే ఉన్నత విద్య మరింత క్వాలిటీగా ముందుకు పోతుందని పరిశోధనలు మరింత మెరుగవుతాయని ఈ సందర్భంలో భీమార్జునురెడ్డి అధ్యాపకులు ఉద్దేశించి ప్రసంగించారు. డాక్టర్ రావుల స్వప్నకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాలలోని అధ్యాపకులు వెంకటరమణ, డాక్టర్ గుమ్మడి నరేష్, నాగరేఖా,రాణి,రవీందర్ బాబు, డాక్టర్ శివకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ అయినా నాగరాజు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం: లోకల్ గైడ్ :ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ఖమ్మం,ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, నేలకొండపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నార

## బుగ్గ దేవాలయంలో అన్నదానం..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో గలశ్రీ బుగ్గ రాజేశ్వర దేవాలయంలో దాత గందె స్వప్న,శ్రీనివాస్ దంపతుల సహకారంతో సోమవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ప్రతివారం ఎంతో సుదూర ప్రాంతాల నుండి బుగ్గ దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహించే అన్నదాన కార్యక్రమం పట్ల ఆలయానికి వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ తరఫున దాతలకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దూడ మహేష్,కౌన్సిలర్లు చింతల వసంత,డీకొండ పద్మలత,జంగం కల్పన,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటికీ రైతుకు అందని భరోసా

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ మార్చి 2 (లోకల్ గైడ్ తెలంగాణ)తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులు నేటికి అందకపోవడంతో రైతాంగం తీవ్ర ఆవేదనతో ఉన్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ పంట పెట్టుబడికి ముందుగా అందించాల్సినటువంటి రైతు భరోసా నిధులు పంట కోత దశకు వచ్చిన కూడా ప్రభుత్వం నేటికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేయకపోవడం బాధాకరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రైతులతో చెలగాటం ఆడుతుంది పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందించే సాయం అందకపోవడంతో రైతులు. అప్పులు చేస్తున్న సందర్భం తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తోంది రైతులను చిన్నచూపులుగా చూస్తున్నటువంటి ఈ ప్రభుత్వంకి రైతులు త్వరలోనే మంచి గుణపాఠం చెప్తారని అన్నారు ఒకవైపు రైతు భరోసా నిధులు అందకపోవడం మరోవైపు పంటకు కావాల్సిన ఎరువులు అందించక పోవడంతో రైతాంగం ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత గా ఉంది కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఇచ్చేటువంటి రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, సతీష్, రవీందర్, సావిత్రి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ అభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు ..

## ఎన్నో ఏళ్ల సుదీర్ఘ సమస్యలకు పరిష్కార మార్గాలు.

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 02(లోకల్ గైడ్ న్యూస్):గాంధీనగర్ శ్మశానవాటిక రోడ్డు నిర్మాణం కోసం భూ కేటాయింపు చేసిన ఎమ్మెల్యే.దర్గా రైల్వే గేట్ నుంచి కడిపికొండ వరకు రోడ్డు మార్గం సుగమం.ఒకే రోజు రూ.9.37 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజున 48, 49 డివిజన్ల పరిధిలో సుమారు రూ.9.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.రూ.7.50 కోట్ల వ్యయంతో ఎన్ఐటి నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంటర్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48వ డివిజన్లో రూ.50 లక్షలతో



అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.1.37 కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసూర్ పాషా,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కూడా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. శంకుస్థాపనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఎన్ఐటి రహదారి పనులు ప్రారంభం కావడంతో ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. గతంలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఎవరు పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులను సమకూర్చి ప్రత్యేక దృష్టితో ఈ రోజు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాజీపేట దర్గాలో గల గాంధీ నగర్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న స్మశాన వాటిక రోడ్డు కోసం దర్గా పీఠాధిపతి కుసురు పాషా ని ఒప్పించి రోడ్డు ఏర్పాటు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తద్వారా ప్రజలకు రోడ్డు సౌకర్యం మెరుగుపడుతున్నదని అన్నారు. అన్ని డివిజన్లలో అంతర్గత రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాజీపేట దర్గా పరిసర ప్రాంతాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. దర్గా రైల్వే ట్రాక్ అవతల నివసించే ప్రజల గేట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దర్గా రైల్వే గేట్ నుంచి కడిపికొండ వరకు రోడ్డు నిర్మాణ పనులకు ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ పనులను సుగుమం చేశామన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా ప్రజా అభివృద్ధినే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే మాయమాటలను నమ్మకుండా, పనిచేసే వారిని గుర్తించి భవిష్యత్తులో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సత్రాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్, కట్ట రఘుపాల్ రెడ్డి, మట్టెడా కుమార్, డివిజన్ అధ్యక్షులు సింగరపు రవి ప్రసాద్, మల్లారెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అమెరికా మోర్గాన్ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ ను కలిసిన నాయకులు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఇండియన్ ఒవర్ సిస్ కాంగ్రెస్ నాయకులు జెపి మోర్గాన్ బ్యాంక్ అమెరికా వైస్ ప్రెసిడెంట్ రాయదాస్ మంథెన ఇండియా వచ్చిన సందర్భంగా హైదరాబాదులో 2వ వార్డ్ కౌన్సిలర్ వంశీ,22 వార్డు నాయకులు పీక లక్ష్మణ్,రాహుల్ మత్తమారిలు సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మంత్రులను కలిసి బెల్లంపల్లి అభివృద్ధి పట్ల సమీక్షించారు. అదేవిధంగా సింగరేణి విద్యుత్ శాఖలో ఉన్నతాధికారులను కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను వారికి తెలియజేశారు.

## అట్టహాసంగా బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలు



కామారెడ్డి ప్రతినిధి తెలంగాణ లోకల్ గైడ్ మార్చ్ 02: కామారెడ్డి...... బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి నేరుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాం సర్ చౌరస్తా కు రాగానే పెద్ద ఎత్తున బాణాసంచాలు పేల్చుతూ ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి ఓపెన్ టాప్ జీబ్ లో అబ్దుల్లా నగర్ లోని ఆయన వ్యవసాయ క్షేత్రానికి భారీ ఎత్తున ర్యాలీతో అక్కడికి బయలుదేరి వెళ్లారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని నియోజకవర్గాలకు, వివిధ మండలాలకు సంబంధించిన కార్యకర్తలు భారీ సంఖ్యలో కార్లు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తల మధ్య ఆనందోత్సవాల మధ్య జన్మదిన ఉత్సవాలను నిర్వహించారు. వివిధ మండలాలకు సంబంధించిన బిజెపి కార్యకర్తలు శాలువాళ్లతో బొకేలతో భారీ ఎత్తున సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ నాపై అపారమైనటువంటి నమ్మకంతో కార్యకర్తలు నాయకులు ఇప్పటివరకు నిరీక్షించి దారి పొడవునా నాయకులు కలవడంతో కొంత ఆలస్యం జరిగిందని కార్యకర్తలు క్షమించాలని కార్యకర్తల కోరారు. కార్యకర్తలకు తాను అండగా ఉండి తమ సమస్యలను నా సమస్యలుగా భావించి మీతో కలిసి పనిచేస్తుంది పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు భారత్ మాతాకీ జై పైడి ఎలా రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జహీరాబాద్ ఎల్లారెడ్డి సదాశివ నగర్ తడువాయి నాగిరెడ్డిపేట్ లింగంపేట్ గాంధారి తదితర మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడం విశేషం. బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తమ సంఘాలతో తమ నాయకుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు భోజనంలో కార్యకర్తలు అందరూ ఆరగించి తిరిగి తమ తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీలో - 7 వ వార్డ్,8,9 వార్డు మరియు 13 వార్డుల్లో కార్యక్రమాలు



సత్తుపల్లి:లోకల్ గైడ్ : సత్తుపల్లి పట్టణం, 8,9 వార్డులు ఎన్టీఆర్ కాలనీ లో సత్తుపల్లి మున్సిపాలిటీ " స్పెషల్ డ్రైవ్ " కార్యక్రమం ను ప్రారంభించిన ..... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే 100 రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు చేపడతామని చెప్పిన మాట ప్రకారం ఈరోజు ఎన్టీఆర్ కాలనీలో సోమవారం నాడు స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమంను ప్రారంభించిన.,రాగమయి దయానంద్ . సత్తుపల్లి మున్సిపాలిటీ 7 వార్డు రాజీవ్ కాలనీలో అద్దంకి తిరుపతి సావిత్రి ఈడ వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన,రాగమయి దయానంద్,,డాక్టర్ మట్టా దయానంద్ .. సత్తుపల్లి మున్సిపాలిటీ 13 వ వార్డ్ జవహర్ నగర్ కాలనీ లో శ్రీకృష్ణుని గుడి మందిరంలో శ్రీకృష్ణ పరమాత్మ ని, రుక్మిణి దేవి కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ... ఎమ్మెల్యే రాగమయి దయానంద్,, డాక్టర్ మట్టా దయానంద్ . ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, కౌన్సిలర్స్ జగన్నాథం శ్రీను, శరత్, నజిమా షరీఫ్, ఉప్పు నాగలక్ష్మి,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు....

## పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలలో పాల్గొనండి

### పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 02(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ మహానగరంలో ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం)



ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజపాయి ని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. చారిత్రక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వరంగల్లో చదివి ప్రస్తుతం దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ ఈ మహోత్సవానికి హాజరవుతున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల నూతన భవన నిర్మాణం కొరకు రూ. 28 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.మార్చి 29న నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకల లో భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు, కలెక్టర్ ని సంఘం నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నేతలు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, యం. ప్రకాశ్, యం. భిక్షపతి, యం. శ్రీనివాసులు, యం. మల్లారెడ్డి, జి. సురేందర్, డి. సాయిరాజ్, ఏ. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో అర్జీల స్వీకరణ



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గాడి తెలంగాణ) అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 165 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.అంతకుముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని గురుకులాలు మరియు హాస్టల్లో భోజనం, వసతి ఇతరత విషయాలను పర్యవేక్షణ చేయడానికి ఒక జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ సర్టిఫికెట్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.

### సినీ నటుడు సుమన్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ మార్చి 2 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు నిర్వహించిన కరాటే బెల్ట్ సర్టిఫికెట్ ల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు సుమన్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేసి వారిని అభినందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకి ఆత్మరక్షణ విద్యలను నేర్పించడం ద్వారా ఆత్మధైర్యంతో పాటు, శారీరకంగా మానసికంగా ధృడంగా తయారు అవుతారు అని.. కావున ప్రతిఒక్కరిరు తమ పిల్లలకు కరాటే బాక్సింగ్ లాంటి ఆత్మ రక్షణ శిక్షణలు ఇవ్వాలని అన్నారు .ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న కౌన్సిలర్ బూడిద సైదులు ని అభినందించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## డయాబెటిస్ బాధితులకు అవగాహన... అత్యవసరం

### యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్)డా.ఎస్ శ్రీకాంత్ రాజు...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి(లోకల్ గైడ్ న్యూస్): డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. హనుమకొండ లోని నక్కలగుట్ట యశోద హాస్పిటల్ బ్రాంచ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.

## ఓడినా ప్రజాసేవలో బిజెపి నాయకుడు



నారాయణపేట మార్చి 2(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట పట్టణం లో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజాసేవలో బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య చురుకుగా పాల్గొనడం విశేషం.మిర్చి వెంకటయ్య 8వ వార్డు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.అయినప్పటికీ ప్రజల మధ్యేఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నారు.వార్డులో పారిశుద్ధ్యం,తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులను అప్రమత్తం చేసి చర్యలు తీసుకుంటున్నారు.మంచినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.దానిని గమనించి మున్సిపల్ సిబ్బందిని పిలిపించి దగ్గరుండి వెంకటయ్య మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించడంతో వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అదనపు కలెక్టర్



నారాయణపేట మార్చి 2:(లోకల్ గైడ్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించా లనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి,అధికారులకు సూచిం చారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21 ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవి స్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వర మే పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రశాంతంగా జరు పుకోవాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట మార్చి 2:(లోకల్ గైడ్ న్యూస్):హోలీ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుం డా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికా రులు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో, సాంప్రదా య పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులతో జరు పుకోవాలని సూచించారు.హోలీ పండుగతో పాటు రంజాన్ మాసం కూడా కొనసాగుతున్నందున మతసామరస్యాన్ని కాపాడుతూ పరస్పర గౌరవంతో పండుగలు నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరిం చారు. అతివేగం, రష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రధాన చౌరస్తాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వ హించడంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పెట్రోలింగ్నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇష్టం లేని వ్యక్తుల పై, వాహనాలపై లేదా బహి రంగ ప్రదేశాల్లో బలవంతంగా రంగులు, రంగు నీళ్లు చల్లకూ డదని స్పష్టం చేశారు. బైకు లు, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని హెచ్చరించారు.హోలీ అనంతరం చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే సమయంలో యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అక్కడ కూడా బందోబస్తు ఏర్పాటు చేయా లని అధికారులకు సూచించి నట్లు తెలిపారు. తల్లిదండ్రు లు తమ పిల్లల కార్యకలాపా లను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలంతా శాంతియుతంగా, భద్రంగా హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించా లని ఎస్పీ కోరారు.

## ప్రజావాణి కి 113 పిర్యాదులు



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 02:కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ డి ఓ వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు.ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు.సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని , విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ 1250 మంది కి పంపిణీ

### ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం :లోకల్ గైడ్ : ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి.విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలిగత సంవత్సరాల ప్రశ్నా పత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలిపదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , గంపా నాగేశఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు .పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు . జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని మాట్లాడుతూ భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు . మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు . నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని , విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు . మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు . ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు . కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని అన్నారు . మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని , ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని , బయట ఎక్కువ తిరగవద్దని , మంచినీరు తగినంత త్రాగాలని తెలిపారు . అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని , విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మిత్ర గ్రూప్ డైరెక్టర్లు పాలవరపు శ్రీనివాస్ , రంగా నాగ శ్రీనివాస్ , చెరుకూరి యుగేందర్ , మహంకాళి నగేష్ , మాదుగుల ఉపేందర్ , వేములపల్లి సీతారాంబాబు , గురు కృష్ణ తదితరులు పాల్గొన్నారు .



## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం: వరంగల్ సీపీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి02(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు 91వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీసీపీలు, అదనపు డీసీపీ, ఏసీపీ, ఇతర పోలీస్ అధికారులు పూలతో నివాళులర్పించారు. ప్రజాసేవకు అంకితమైన మహా నాయకుడు శ్రీపాదరావు అని వరంగల్ సీపీ పేర్కొన్నారు.

## శేరి నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌పై బీజేపీ వినతిపత్రం

### ఖాళీ షాపులు ఉండగానే రూ.4 కోట్లతో కొత్త నిర్మాణం ఎందుకు?..బీజేపీ నేతల ప్రశ్న






శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరి నల్లగండ్ల కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, టీఎస్పి మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ మాట్లాడుతూ..మార్కెట్ అభివృద్ధి పేరుతో కొత్తగా రూ.4 కోట్ల వ్యయంతో షాపుల నిర్మాణం చేపట్టడం సరైంది కాదని పేర్కొన్నారు. ఇప్పటికే మార్కెట్‌లో 20 నుంచి 30 వరకు షాపులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని వ్యాపారులకు కేటాయించ కుండా వదిలిపెట్టడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని విమర్శించారు. ఖాళీగా ఉన్న షాపులను ముందుగా కేటాయించి, అవసరమైతేనే కొత్త నిర్మాణాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మార్కెట్ యార్డ్‌గా నిర్మాణం చేపడుతున్న స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం కేటాయించడం ద్వారా ప్రజలకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించాలని కోరారు. అధికార పార్టీ నాయకుల ప్రయోజనాల కోసమే ఈ నిర్మాణం చేపడుతున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు కిశోర్ ముదిరాజ్, మాజీ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మారం వెంకట్, చందానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు రాకేష్ దుభే, ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్, పార్టీకి తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్ కాలనీలో మంచినీటిని పొదుపుగా వినియోగించాలి

### -కాలనీ అధ్యక్షులు..బేరి రామచందర్ యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలోని నేతాజీనగర్ కాలనీలో మంచినీటి సంరక్షణపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, కార్యవర్గ సభ్యులు కలిసి వేసవికాలం ప్రారంభమై ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల వరకు నమోదవుతున్న నేపథ్యంలో నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ నల్ల కనెక్షన్ల ద్వారా ఇంటింటికి అందుతున్న మంచినీటిని వృథా కాకుండా ట్యాపులు సరిగా అమర్చుకుని, ట్యాంకులు నిండిన వెంటనే మోటార్లు ఆఫ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లపై నీరు పారేలా వదలడం మానుకోవాలని కోరారు. హైదరాబాద్‌కు సింగూరు, మంజీరా, కృష్ణ, గోదావరి జలాల ఆధారంగా నీటి సరఫరా జరుగుతోందని, భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ప్రజలందరూ సహకరించాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నీరు వృథా అవుతోందని గమనించిన నేపథ్యంలో అవసరమైనంత మాత్రమే నీరు వినియోగించి ట్యాపులు బిగించుకోవాలని సూచించారు. ప్రాణాధారమైన మంచినీటిని కాపాడుతూ పొదుపుగా వినియోగించు కోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి02(లోకల్ గైడ్ న్యూస్): పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల ను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు సిద్దయ్య, సాంబారెడ్డి కనకచంద్రం, సయ్యద్ చాంద్ పాషా,లింగారెడ్డి,రాజు ఆర్.ఎస్.ఐ మహమూద్, ఏ. ఆర్. ఏ. ఎస్. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్ళు రమేష్, రాములు వున్నారు.ఈ సందర్భంగా అదనపు సీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఎల్సీ-ఎంఎస్ పద్ధతి కోసం వ్యూహాత్మక విధానాలు ఏక్యూబిడి, గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఉపయోగించి ఫార్మాస్యూటికల్స్ లో ఎన్డిఎస్ ఆర్ఐ ల అభివృద్ధి' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఆధునిక ఔషధ తయారీలో కీలకమైన భద్రతా సమస్య అయిన నైట్రోసమైన్ ఔషధ పదార్థ సంబంధిత మలినాలను (ఎన్డిఎస్ఆర్ఐలు) గుర్తించడం, నియంత్రించడంపై డాక్టర్ శ్రీనివాస్ పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. సిప్రోఫ్లోక్సాసిన్,మోక్సిఫ్లోక్సాసిన్ వంటి యాంటీబయాటిక్స్, అసెక్లోఫెనాక్, మెఫెనామిక్ యాసిడ్ వంటి యాంటీ ఇన్ఫ్లమేటరీ ఔషధాలు, ఆల్ఫా-1 బ్లాకర్ టామ్సులోసిన్ వంటి కీలకమైన ఔషధ తరగతులలో ఎన్డిఎస్ఆర్ఐ లను లెక్కించడానికి వీలుగా అత్యంత సున్నితమైన యుపిఎల్,సి ఎంసి, ఎంఎస్ పద్ధతులను ఈ అధ్యయనంలో అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఇవి సురక్షితమైన మందులని, నియంత్రణకు ఉపకరిస్తాయన్నారు. డాక్టర్ శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే ప్రభావవంతమైన పరిశోధనలకు గీతం నిబద్ధతను ఈ విజయం ప్రతిబింబిస్తోందని తెలిపారు.

# మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు "గ్రామ గ్రామాన బీసీ భావజాలాన్ని , మన ఆలోచన సాధన సమితిని విస్తృత పరచడానికి మండల మరియు మున్సిపాలిటీ స్థాయి కమిటీలు



సిద్దిపేట జిల్లా బ్యూరో:(లోకల్ గైడ్ తెలంగాణ) మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు "గ్రామ గ్రామాన బీసీ భావజాలాన్ని , మన ఆలోచన సాధన సమితిని విస్తృత పరచడానికి మండల మరియు మున్సిపాలిటీ స్థాయి కమిటీలు వేయాలని నిర్ణయించడం జరిగింది.మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు,అధికార ప్రతినిధి మంగిలి పల్లి శంకర్,శ్రీకాంత్, నర్సింగ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె ప్రభు కమిటీ వేయడం జరిగింది.అందులో భాగంగా నేడు సిద్దిపేట అందులో భాగంగా నేడు సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట మున్సిపాలిటీ యొక్క అడ్-హాక్ కమిటీ ని వేయడం జరిగింది.ఈ క్రింది వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్: మల్యాల శ్రీనివాస్ గంగపుత్రకో-కన్వీనర్: అల్లెపు సందీప్ వడ్డెరసభ్యులు: అక్కు కృష్ణ మేర, దేశెట్టి భిక్షపతి లింగబలిజ, కాముని రాజు గంగపుత్ర,పంపరి కనకయ్య, బండమీది రాములు బోయ, కట్కూరి శ్రీకాంత్ గంగపుత్ర గార్లను ఎన్నుకోవడం జరిగింది.

# ఎస్.ఎస్. హోమ్స్ కాలనీలో వెలుగులు నింపిన స్ట్రీట్ లైట్లు

-సొంత నిధులతో ఏర్పాటు చేసి ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మార్చి 02 ((లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్‌పూర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్.ఎస్.హోమ్స్ కాలనీలో దశాబ్దాలుగా నెలకొన్న చీకట్లు తొలగిపోయాయి. కాలనీలో స్ట్రీట్ లైట్ల కొరతతో ఇబ్బందులు పడుతున్న నివాసితుల సమస్యను గుర్తించిన అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి తన సొంత నిధులతో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసి శనివారం స్వయంగా ప్రారంభించారు. కాలనీలో రాత్రి వేళలలో వెలుతురు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండగా, ఈ సమస్యపై వచ్చిన విజ్ఞప్తులను వెంటనే స్వీకరించిన పాండురంగా రెడ్డి తక్షణ చర్యలు చేపట్టారు. స్ట్రీట్ లైట్లు వెలగడంతో కాలనీలో భద్రతా వాతావరణం మెరుగుపడిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి బాటలో అమీన్‌పూర్.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, కృష్ణ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, మహేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు హాజరై తుమ్మల పాండురంగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం ఇలాగే ముందుకు రావాలని ప్రజలు ఆకాంక్షించారు.

# సరోజినీ నాయుడు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

-అర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత స్వాతంత్ర్య సమరయోధురా లు, కవయిత్రి, "నైటింగేల్ ఆఫ్ ఇండియా"గా ఖ్యాతిగాంచిన సరోజినీ నాయుడు వర్ధంతి సందర్భంగా చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పార్ నంది శ్రీకాంత్ ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో మహిళల పాత్రను మరింత బలపరిచిన గొప్ప నాయకురాలు సరోజినీ నాయుడు అని పేర్కొన్నారు. ఆమె కవిత్వం దేశభక్తి భావాలను ప్రజలలో రగిలించిందని, సమాజంలో మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు నిర్వహించి, స్వాతంత్ర్య ఉద్యమంలో అహర్నిశలు శ్రమించిన ఆమె సేవలను దేశం ఎప్పటికీ మరచిపోదన్నారు. అలాగే స్వాతంత్ర్యానంతరం తొలి మహిళా రాష్ట్ర గవర్నర్‌గా సేవలందించడం ద్వారా మహిళా సాధికారతకు నూతన దిశానిర్దేశం చేశారని ఆయన తెలిపారు. నేటి తరం యువత ఆమె జీవితం, త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని సరోజినీ నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆమె సేవలను స్మరించారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన రాహుల్ విజ్ఞాన్ విద్యార్థులు



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :జాతీయ స్థాయి కరాటే పోటీల్లో చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. సుమన్ చోటాఖన్ కరాటే డో, స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆరుగురు రాహుల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా వారికి సోమవారం పాఠశాల ఆవరణలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల వ్యవస్థాపకురాలు శ్రీమతి డాక్టర్ ప్రతిభ విద్యార్థులకు స్వయంగా బెల్టులను , ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ డీఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీవీపీసీ శాస్త్రి లు కరాటే మాస్టర్ ముత్తు 7 వ డాన్ బ్లాక్ బెల్ట్, జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన విద్యార్థులు 5వ తరగతి బ్రౌన్ బెల్ట్ ఎన్ లేక్ష్య శ్రీ, 4వ తరగతి బ్లూ బెల్ట్ కే రీతన్య, 3వ తరగతి బ్లూ బెల్ట్ కే షణ్ముఖ, 5వ తరగతి వై డమరుతి బ్లూ బెల్ట్, 5వ తరగతి బ్లూ బెల్ట్ సహస్ర, 5వ తరగతి గ్రీన్ బెల్ట్ యశస్విని. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రమాణాలతో కరాటేలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆత్మరక్షణ విద్యలతో పాటు చదువులోనూ విద్యార్థులు ముందుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజు, సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీవీఎల్ నరసింహ రావు, బోసు బాబు, క్రాంతి కుమార్, శ్రీధర్ బాబు, ఆనంద్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ లో భారీగా చేరికల జోరు

-కాంగ్రెస్ హామీలు అమలు కాలేదని..మారబోయిన రవి యాదవ్ విమర్శ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజురోజుకూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నా రని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ తెలిపారు. సోమవారం శేరిలింగంపల్లి ఆదర్శ్ నగర్ రోడ్ నెంబర్ 3లో వడ్డే శ్రీనివాస్ ఆధ్వర్యంలో రవి యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ చేరిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీలో చేరిన నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి ఆయన ఆహ్వానం పలికారు. భారీ ఎత్తున జరిగిన ఈ చేరికలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ



ప్రకటించిన ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. గత పది సంవత్సరాల పాటు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వం లో రైతు భరోసా, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అపారమైన మేలు జరిగిందని గుర్తుచేశారు. కేసీఆర్ పాలన ప్రజల హృదయాలశ్రీశీ నిలిచిపోయిందని, అందుకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విసుగు చెంది మళ్లీ బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసంతో ఎమ్మెల్యేగా గెలిపించిన వ్యక్తి తరువాత పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరడం ప్రజల నమ్మకానికి ద్రోహమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇంకా తాను బీఆర్ఎస్ వ్యక్తినే అని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. దీనికి తగిన సమాధానం ప్రజలు భవిష్యత్తులో తప్పకుండా ఇస్తారని రవి యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కె.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్డు, మున్నా, కొండకల్ శ్రీనివాస్, సుమన్, వాకిటి శంకర్, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, రాంబాబు, రఫీక్, సత్యనారాయణ గౌడ్, రాజు చారి, నర్సింహా గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ యాదవ్, ప్రసాద్, శివాజీ, కృష్ణ, నర్సింహా, బుయ్య సతీష్ గౌడ్, సద్దాం, మిజ్బుద్దీన్, దివ్య, నిరూప, అనిత, నాగమణి, సోఫియా తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



మిర్యాలగూడ మార్చి 2 (లోకల్ గైడ్ తెలంగాణ)రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలు కాకపోవడంతో పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు అయ్యేటట్లు చూడాలని కోరుతూ ఈరోజు ఆర్జెడి ప్రాంతీయ విద్యా సంచాలకులు సోమిరెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేటు ఇతర విద్యాసంస్థలు చట్టాన్ని తుంగలో తొక్కి 25 శాతం విద్యను ఉచితంగా అందించాలనే నిబంధనను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.లక్షల రూపాయలు దోచుకోవడానికి అలవాటు పడ్డ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారమయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఈ యొక్క రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ పకడ్బందీగా అమలు అయ్యేటట్లు చర్యలు చేపట్టి పేద విద్యార్థులకు న్యాయం చేకూరుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గోదా రవీందర్ పాల్గొన్నారు.

# విద్యా హై స్కూల్ లో ఘనంగా హోలీ వేడుకలు




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : హోలీ పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి మండల పరిధిలోని అంజయ్య నగర్ లో గల విద్యా హై స్కూల్ విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. రకరకాల రంగులతో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా గడిపారు. స్కూల్ డైరెక్టర్ త్రిమూర్తులు పొన్నాడ మాట్లాడుతూ మనుషులకు హాని కలిగించ కుండా ఉండేందుకు సహజ సిద్ధమైన రంగులు వాడాలని సూచించారు. చిన్నా పెద్ద ఆడా మగ తేడా లేకుండా అందరూ కలసి జరుపుకునే ఏకైక పండుగ హోలీ ఒక్కటేనని పేర్కొన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బంది కి హోలీ శు భాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



మిడ్జిల్ మార్చి 2:(లోకల్ గైడ్ ):దోనూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను స్వీకరించి పాఠశాల నిర్వహణను స్వయంగా చేపట్టి విశేష ప్రతిభ కనబర్చారు. మొత్తం 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతులను బోధించారు.విద్యార్థులు పాఠాలను స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో బోధిస్తూ సహ విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఉత్తమ బోధన అందించిన విద్యార్థులను గుర్తించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, సమయపాలన వంటి విలువలను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు తారా సింగ్ అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు లక్ష్మయ్య , కృష్ణ , అంజమ్మ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు శ్రీనివాసులు , బాల్ రెడ్డి గ సుధాకర్ గౌడ్ ఈశ్వర్ ఆంజనేయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను అభినందించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే నాయకత్వ గుణాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పాదయాత్ర రెండో రోజు

-సుభాష్ చంద్రబోస్ నగర్ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హామీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర రెండో రోజు నిర్వహించారు. రోడ్ నెంబర్ 1 వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్రలో పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల లోపాలు, గుడిసెలశ్రీశీ నివసిస్తున్న నిరుపేదల ఇబ్బందులు వంటి సమస్యలను స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తామని బీఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. ప్రజల సమస్యలను విస్మరించి స్వలాభం కోసం పార్టీ మారారని, కాలనీవాసుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గుడిసెలశ్రీశీ నివసిస్తున్న పేదలకు ఇళ్ల హామీలు నెరవేర్చాలని, డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, శివరాజ్ ముదిరాజ్, కాసాని శ్రీధర్, జహంగీర్, రవి, కృష్ణా నాయక్, తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, నర్సింగ్, వంశీ, సుధాకర్, రాజు, శ్రీశైలం, వరలక్ష్మి, రమేష్, హనుమంత్, శ్రీను, చందు, వర్మ, తదితరులు పాల్గొన్నారు....

# వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ తరగతుల ప్రారంభం



మిడ్జిల్ మార్చి 2:(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల పరిధిలోని వెలుగొమ్ముల, రాణి పేట, బైరంపల్లి, మంగలి గడ్డ తండా, వేముల, మిడ్జిల్, మున్ననూరు, పెద్దగుండ్ల తండా, వాడ్యాల , సింగం దొడ్డి గ్రామాలలో ఇటీవల ఎన్నికైన వార్డు సభ్యులకు రెండవ విడత ఐదు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మిడ్జిల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో గీతాంజలి , ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ



సభల నిర్వహణ, పారదర్శక పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అవగాహన పొందేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఎంపీడీవో గీతాంజలి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి వారి సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరించాలని కోరారు.ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అవసరమని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా సభ్యులు తమ హక్కులు, బాధ్యతలు స్పష్టంగా తెలుసుకుని సమర్థవంతంగా పనిచేయగలరని తెలిపారు.శిక్షణ తరగతులు ఐదు రోజుల పాటు కొనసాగనున్నాయి. వివిధ శాఖల అధికారులు పలు అంశాలపై మార్గనిర్దేశం చేయనున్నారు.

# గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యం.

- నిరంతర నీటి సరఫరా కోసం రెండు బోర్లకు మరమ్మత్తులు.

- గ్రామ సర్పంచ్ ప్రియాంక.



లోకల్ గైడ్/తాండూర్: వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామ ప్రజలకు నిరంతరం తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం అనీ గ్రామ సర్పంచ్ ప్రియాంక లక్ష్మణ్ పేర్కొన్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని మదనంతాపూర్ గ్రామం ఒకటో వార్డులో నీటి సమస్య ఉందని వార్డు సభ్యుడు విజయ్ నాయక్ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ క్రమంలో వార్డు మెంబర్ విజయ నాయక్ తెలిపిన సమస్య పట్ల సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి సానుకూలంగా స్పందించి, గ్రామంలో పాడైన 2 బోర్లకు మరమ్మతులు చేయించి నీటి సమస్యను కట్టడి చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు విజయ్ మాట్లాడుతూ... గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్న గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , గ్రామ సర్పంచ్ ప్రియాంక లక్ష్మణ్, ఉప సర్పంచ్ బుజ్జి బాయి, కార్యదర్శి అశోక్, గ్రామ ప్రజలు , తదితరులు ఉన్నారు.

# షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అందె మోహన్‌కు ఘన సన్మానం



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన అందె మోహన్ ను సోమవారం సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 14వ వార్డు కౌన్సిలర్‌గా అత్యధిక మెజారిటీతో విజయం సాధించి, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యువ నాయకుడు అందె మోహన్ అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సేవా దృక్పథం కలిగిన యువ నాయకత్వం:ఈ కార్యక్రమంలో నీల రవీందర్ మాట్లాడుతూ.. యువకుడు, ఉత్సాహవంతుడైన అందె మోహన్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన, ఇప్పుడు మున్సిపాలిటీ మొత్తానికి తన సేవలని విస్తరించడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలువాతో కప్పి, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని అందె మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న వారిలో ఎల్కుర్తి నారాయణ (ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు) హన్మారి మురళీధర్ (మండల మాజీ అధ్యక్షులు) శ్యాం సుందర్, భక్తవత్సల్, నిరంజన్, మల్లేష్, అభిలాష్, వేణు, తేజ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. చివరగా అందె మోహన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన 14వ వార్డు ప్రజలకు మరియు తనను వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు షాద్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా కరుణాకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల నూతన రాష్ట్ర కార్యవర్గంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తెలంగాణ ఉద్యమకారుడు కరుణాకర్ ను ఇకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల నూతన రాష్ట్రస్థాయి కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కరుణాకర్ ఎంపిక కావడం విశేషం. తెలంగాణ ఉద్యమకారుడిగా ఎంతో ప్రస్థానం ఉన్న కరుణాకర్ ఉద్యమ జేఏసీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా ప్రైవేట్ కళాశాలల రంగంలో విద్యావేత్తగా అపార అనుభవం ఉంది. కువైపు విద్యాపరంగా మరోవైపు రాజకీయ రంగంలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్న కరుణాకర్ రాష్ట్రస్థాయిలో కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక కావడంతో పలువురు హర్షం ప్రకటిస్తున్నారు..

# ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యంపై కలెక్టర్ కు ఫిర్యాదు

## జిల్లా కలెక్టర్ కు విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు



తొర్రూర్(లోకల్ గైడ్ )తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆర్యభట్ట ప్రైవేట్ పాఠశాల లో చదువుతున్న పెద్దవంగర మండలానికి చెందిన ధారావత్ హర్షవర్ధన్, ను పై పాఠశాల యాజమాన్యం అత్యాయత్నానికి ప్రయత్ని ంచిందని, సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ సెల్ లో విద్యార్థి తండ్రి ధారావత్ సురేష్ తల్లి అనిత, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో ఆర్యభట్ట స్కూల్లో తన కుమారుడి పైన జరిగిన అత్యాయత్నం పై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ తన ధన బలంతో రాజకీయ పలుకుబడితో ఈ ఘటనను పక్క దారి పట్టిస్తున్నారని, అధికారులకు, ముడుపులు అప్పజెప్పి కేసు పై సాక్షాదారాల్లేకుండా చేయుటకు ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున ఈ ఘటనపై న్యాయ విచారణ చేపట్టి ఆర్యభట్ట కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి, పాఠశాలను మూసివేయాలని, విద్యార్థి తల్లిదండ్రులు, పత్రికా ప్రకటనలో తెలిపారు.

# నర్సరిలో మొక్కల పెంపకం లో అలస్తవ్వం వహించవద్దు

-మొక్కే జీవన ఆధారం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 2 : కారేపల్లి మండలం పొలంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ హేమలత బాలాజీ గ్రామంలోని నర్సరీ నీ సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ హేమలత మాట్లాడుతూ మొక్కల పెంపకం విషయం లో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ఉరుకొనే సమస్యే లేదని మొక్కలా పెంపకదారులున్ని హెచ్చరికలు జరిచేయ్యడం జరిగింది. మొక్కలే మానవళి మనుగడకు జీవన ఆధారం అనీ, మొక్కలు నాటడం వల్లనా మనకు నీడను ఇవ్వడమే కాకుండా మంచి ఆక్సీజన్ ను అందించి ప్రాణాలను నిలబెట్టటమే గాకుండా, మొక్కల ద్వారా సమృద్ధి గా వర్షాలను ముందస్తు గానే వచ్చే విధంగా సహాయ పడుతాయి అనీ వివరించడం జరిగింది. అక్కడ ఉన్న నర్సరీ సిబ్బంది ఒక్కసారి గా ఆశ్చర్యనికి గురై సర్పంచ్ వాంకా చూడసాగినారు. మనకు మొక్కలు ఇంత సహాయం చేస్తాయా అనీ నిర్వేరా పోయినారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ పాలకవర్గ సిబ్బంది, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడు

## -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ డివిజన్ లో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగే నాయకుడిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, చందానగర్ బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి పార్ నంది శ్రీకాంత్ గుర్తింపు పొందుతున్నారు. “ఆపద వస్తే అన్నా అంటే నేనున్నాను” అనే నమ్మకాన్ని ప్రజలలో కలిగిస్తూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి స్పందించడం ఆయన ప్రత్యేకతగా స్థానికులు పేర్కొంటున్నారు. చందానగర్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, కాలనీలలో డ్రైనేజీ సమస్యలు, రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తూ ప్రజల వద్ద విశ్వాసాన్ని సంపాదించు కున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, ఎప్పుడైనా సంప్రదించగల వ్యక్తిగా పార్ నంది శ్రీకాంత్ పేరు తెచ్చుకున్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అభివృద్ధే లక్ష్యంగా, సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పార్ నంది శ్రీకాంత్ నాయకత్వం చందానగర్ ప్రాంత అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించే నాయకుడిగా పార్ నంది శ్రీకాంత్ నిలుస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ గా నీరజ బాధ్యతల స్వీకరణ

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.
- పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు సాగాలి.
- ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దు.
- ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు.
- తాండూరు అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లాలి.
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దిశా నిర్దేశం.





లోకల్ గైడ్/తాండూర్: గత నెల 11న తాండూర్ మున్సిపల్ లో 36 వార్డుల గాను ఎన్నికలు జరిగాయి.13వ తేదీన వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాల్లో గెలిచి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ గా అబ్దుల్ రజాక్ లు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ స్థానాలు ఇచ్చారు.గత రెండేళ్లుగా ఎమ్మెల్యేగా చేసిన పనితీరును చూసి ఓటు వేయాలని కోరగా పూర్తి మద్దతు కూడగట్టి చైర్మన్ పీఠాన్ని మాకు అందించిన తాండూర్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ఎన్నో కుట్రలు జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కృషి చేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం.ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేశామన్నారు. అందులో ముఖ్యంగాత్రాగునీటి సమస్యపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో కాగ్న వాటర్ సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థపై పరిగి సభలో స్వయంగా ముఖ్యమంత్రి మాటిచ్చారు.ఎమ్మెల్యేగా నేను మాట్లాడిన దానికంటే చేసిన అభివృద్ధి ప్రజల ముందే కనిపిస్తుంది.మాజీ ఎమ్మెల్యే సొంత మండలంలోనే అభివృద్ధి ఎలా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. విమర్శలు చేసే వారు వాస్తవాలను గుర్తించాలని చురుకంటించారు.కరోనా పేరుతో అభివృద్ధి ఎగవేత.గత ఎమ్మెల్యే కరోనా పేరుతో అభివృద్ధి జరగలేదని చెప్పడం సిగ్గుచేటని, మరి అదే సమయంలో మీ సొంత అభివృద్ధి ఎలా జరిగిందో ప్రజలకు వివరించాలని అన్నారు. మేము మీలాగా కాదు ప్రజలు మాకు ఇచ్చిన ఐదేళ్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు.కాగా మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో మాజీ ఎమ్మెల్యే టీజర్, సినిమాతో పాటు ఆయన సినిమా టాకీస్ కూడ బంద్ అయ్యింది అని ఎద్దేవ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, అయినా కొంతమందిలో మార్పు రాలేదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు రాజకీయాల్లో చేసే సమయం మనకు లేదు. ఇప్పటికే మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి.అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టే సమయమని, ప్రతిపక్షాలు చేసే నిరాధారమైన ఆరోపణలను విమర్శలను పట్టించుకోకుండా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాలక వర్గానికి దిశా నిర్దేశం చేశారు.అనంతరం మున్సిపల్ కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మధుసుదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ రాహుఫ్, పట్లోళ్ళ నర్సింలు, నయీం అప్పు, మహిళ నాయకురాలు మమత, మాధవి, ప్రభావతి తో పాటు తాజామాజీ పలువురు కౌన్సిలర్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ప్రమోషన్లలో గందరగోళం

రంగారెడ్డి జిల్లాలో 8 ఏళ్లుగా ప్రమోషన్లు బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్న కానిస్టేబుళ్లు.

ప్రమోషన్లలో సీనియార్టీని పక్కన పెట్టి మెరిట్ కే ప్రధాన్యామిస్తున్నట్లు ఆరోపణలు.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ) : ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ప్రమోషన్లలో గందరగోళం నెలకొంది. గత ఎనిమిది ఏళ్లుగా జిల్లాలో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఇప్పటికే 45 ఎక్సైజ్ కానిస్టేబుల్ ఖాళీలు ఉండగా వాటిని భర్తీ చేయడంలోనూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఈ ఎక్సైజ్ కానిస్టేబుళ్ల ప్రమోషన్లలో సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కొందరీ వాదనైతే... అదే కాదు మెరిట్ ప్రకారమే ప్రమోషన్లు ఇవ్వాలని మరికొందరు కానిస్టేబుళ్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకవైపు ప్రమోషన్ల గొడవ ఒకటైతే.... అసలు 8 ఏళ్లుగా జిల్లాలో బదిలీలు లేక చాలామంది కానిస్టేబుళ్లు ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమస్య ఎక్సైజ్ కమిషనర్ వద్ద ఉన్నప్పటికీ ఆయన తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో సీనియార్టీ ప్రకారమే ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రమోషన్లు జరిగినప్పటికీ రంగారెడ్డి జిల్లాలో మాత్రం ప్రమోషన్లలో ఈ గందరగోళం నెలకొంది. రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాల పరిధి(సి డి -6) లో ఈ సమస్య తో వెల్ల తరబడి పనిచేస్తున్న ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ప్రమోషన్లు రాక అ సహానానికి గురవుతున్నారు. కొందరు ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఈ సమస్య వల్ల హెచ్ ఆర్ ఏ కోల్పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ సమస్య పరిశీలించిన హైకోర్టు ఏజ్ ఆఫ్ సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఈ సమస్యను కోర్టులోనే తేల్చుకోవాలని ఎక్సైజ్ హైదరాబాద్ నోడల్ సుపరిండెంట్ పంచాక్షరి చెబుతున్నట్లు విమర్శలున్నాయి. ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రమోషన్లు లేక పోవడంతో పాటు కొత్త నియమకాలు కూడా లేకపోవడంతో పరిస్థితి గందరగోళంగా మారిందని చెప్పవచ్చు. ఇప్పటికైనా ఎక్సైజ్ కమిషనర్ ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియార్టీ ప్రకారమే ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆ ప్రమోషన్లు జరుగుతున్నప్పటికీ ఓ యూనియన్ నాయకుడు మెరిట్ వాదనను తీసుకొచ్చి అక్రమ మార్గంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రమోషన్లు పొందేటట్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరో రెండు మూడు ఏళ్లలో పదవి విరమణ పొందబోతున్న చాలామంది ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రమోషన్లకు నోచుకోలేకపోతున్నామని , ఇప్పటికైనా ఎక్సైజ్ కమిషనర్ ఈ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మియాపూర్‌లో చైన్ స్నాచింగ్

## కేసు ఛేదించిన పోలీసులు..ఇద్దరు నిందితుల అరెస్ట్

-మియాపూర్ డిఐ..రమేష్ నాయుడు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనను పోలీసులు చేధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మియాపూర్ డిఐ రమేష్ నాయుడు తెలిపారు. డిఐ వివరాల ప్రకారం, మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన 36 ఏళ్ల గృహిణి గత నెల 25న మియాపూర్‌లోని వశిష్ట జూనియర్ కళాశాలలో చదువుతున్న తన కుమార్తెను కలిసేందుకు వచ్చారు. అదే రోజు మధ్యాహ్నం కళాశాల రోడ్‌లో బస్ స్టాప్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు 70 గ్రాముల మంగళసూత్రం గొలుసును అకస్మాత్తుగా లాగి పరారయ్యారు. ఈ ఘటనలో గొలుసులో సుమారు 10 గ్రాముల బంగారు భాగాన్ని నిందితులు అపహరించగా, మిగిలిన సుమారు 60 గ్రాముల భాగం బాధితురాలి చీరలో చిక్కుకుని ఆమె వద్దే మిగిలింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలపై దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. పైపులైన్ రోడ్ ప్రాంతంలో నివసిస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన అభయ్ కుమార్ ధుబే (30), జార్ఖండ్‌కు చెందిన ఆకాశ్ కుమార్ రాజక్ (18)లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తూ, ఒంటరిగా కనిపించే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. చైన్ స్నాచింగ్‌కు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని, దొంగిలించిన 10 గ్రాముల బంగారు ఆభరణాన్ని పోలీసులు రికవరీ చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లపై నడిచేటప్పుడు చుట్టుపక్కల పరిస్థితులను గమనించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్ట గలమని పోలీసులు పేర్కొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు.



రంగారెడ్డి జిల్లా (లోకల్ గైడ్ ): సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మని విందు రెస్టారెంట్, కర్రీ పాయింట్ ఘనంగా ప్రారంభించిన

-బాలీవుడ్ నటుడు యువ హీరో ఆకాశ్ పూరి






శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మై హోమ్ గేట్ ఎదురుగా, మజీరా పైప్‌లైన్ రోడ్, ఆర్టీసీ కాలనీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పక్కన (2వ అంతస్తులో) నూతనంగా ప్రారంభమవుతున్న కమ్మని విందు రెస్టారెంట్, కర్రీ పాయింట్ ను 2026 మార్చి 02న ముఖ్యఅతిథిగా హాజరైన బాలీవుడ్ యువ హీరో ఆకాష్ పూరి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సాంప్రదాయ వంటకాలు, అసలైన రుచులు, ఆతిథ్య సౌజన్యంతో వినియోగ దారులకు ప్రత్యేక అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కుటుంబ సమేతంగా విచ్చేసి ఈ ప్రారంభోత్సవ వేడుకను విజయవంతం చేయాలని ఆహ్వానం పలికారు. నూతనంగా ప్రారంభమవుతున్న ఈ రెస్టారెంట్‌లో వివిధ రకాల వెజ్, నాన్‌వెజ్ వంటకాలతో పాటు కర్రీ పాయింట్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మదినగూడ ప్రాంత ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ రోజున ప్రత్యేక ఆఫర్లు, అతిథులకు ఆతిథ్య విందు వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు సమాచారం. ప్రాంతీయ ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాని, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తం - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.




రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 51 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ 11, ఇతర శాఖలు - 40, మొత్తం 51 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్ బాబు 'వారణాసి'కి సంబంధించిన కీలక విషయాన్ని లీక్ చేసిన ప్రియాంక చోప్రా

### 'వారణాసి'లో కీలకపాత్ర పోషిస్తున్న ప్రియాంక చోప్రా

### త్వరలో అంటార్కిటికాలో కలుద్దామంటూ మహేశ్ కు ట్వీట్


### 'వారణాసి' తదుపరి షెడ్యూల్ అంటార్కిటికాలో అనే విషయం లీక్






గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది బ్లఫ్' ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో ప్రియాంక నటనపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ సినిమాపై దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. రాజమౌళి తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ... ప్రియాంక ఒకే సమయంలో సున్నితత్వాన్ని, తీవ్రమైన శక్తిని ప్రదర్శించగల అరుదైన నటి అని, 'ది బ్లఫ్'లో ఆమె చేసిన యాక్షన్ స్టంట్స్ అద్భుతమని కొనియాడారు. అటు మహేశ్ బాబు సైతం ఈ చిత్రాన్ని అద్భుతమైన యాక్షన్ ఎమోషన్స్ ఉన్న చిత్రంగా అభివర్ణిస్తూ, ప్రియాంక నటన సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లిందని అభినందించారు. అయితే, ఈ ట్వీట్‌కు ప్రియాంక చోప్రా ఇచ్చిన రిప్లై అసలైన సంచలనానికి తెరలేపింది. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు నటిస్తున్న ప్రతిష్ఠాత్మక అడ్వెంచర్ మూవీ 'వారణాసి'లో ప్రియాంక 'మందాకిని' అనే కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మహేశ్ అభినందనలకు కృతజ్ఞతలు చెబుతూ... "థాంక్యూ మై ఫ్రెండ్.. త్వరలోనే అంటార్కిటికాలో కలుద్దాం" అంటూ ఆమె బదులిచ్చింది. ఈ కామెంట్‌తో 'వారణాసి' తదుపరి షెడ్యూల్ మంచు ఖండమైన అంటార్కిటికాలో జరగబోతోందని ఆమె అధికారికంగా ధృవీకరించినట్లయింది. అంటార్కిటికాలో షూటింగ్ జరుపుకోనున్న తొలి భారతీయ చిత్రంగా 'వారణాసి' చరిత్ర సృష్టించబోతోంది. అత్యంత కఠినమైన వాతావరణంలో జక్కన్న ప్లాన్ చేస్తున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ కోసం ఫ్యాన్స్ ఇప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే...



ప్రస్తుతం ఈమె ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి గంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే స్పిరిట్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై సినిమాను ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ప్రారంభం కావడంతో తృప్తి డిమ్రి కూడా సంతోషం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో తృప్తి డిమ్రి... వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉండే తృప్తి డిమ్రి మరోవైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేయడం మాత్రమే కాకుండా తన రొటీన్ లైఫ్ ఫోటోలను వీడియోలను అభిమానులతో పంచుకోవడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా తన ఎనర్జీ బూస్టర్ అంటూ ఒక చిన్న వీడియోని షేర్ చేసింది. మనలో చాలా మందికి అలసటగా ఉన్నప్పుడు టీ తాగడం అలవాటుగా ఉంటుంది. టీ తాగితే చాలా వరకు రిఫ్రెషన్ అయినట్లుగా అనిపిస్తుంది. మనలో చాలా మంది టీ తాగడం ద్వారా తిరిగి ఎనర్జీ పొందినట్లు ఫీల్ పొందుతారు. హీరోయిన్ తృప్తి కూడా తన ఎనర్జీ బూస్టర్ చాయ్ బిస్కెట్ అంటూ ఈ వీడియో ద్వారా చెప్పకనే చెప్పింది. చాయ్ బిస్కెట్ ఎంతో ఇష్టంగా తింటాను అంటూ తృప్తి తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇంస్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేసి అభిమానులతో పంచుకుంది. షూటింగ్ గ్యాప్ లో తృప్తి ఇలా చాయ్ బిస్కెట్ తింటూ తిరిగి ఎనర్జీని సొంతం చేసుకుని షూటింగ్లో పాల్గొంటున్నట్లుగా ఈ వీడియోని చూస్తే అర్థమవుతుంది. చాలామంది స్టార్స్ కి కూడా కాఫీ లేదా టీ ఎనర్జీ బూస్టర్ గా పనిచేస్తుందని అంటారు. బాలీవుడ్ వరుస సినిమాల్లో తృప్తి...




2017లో హిందీ చిత్రం పోస్టర్ బాయ్స్ తో బాలీవుడ్ లో అడుగుపెట్టిన తృప్తి ఆశించిన స్థాయిలో గుర్తింపుని సొంతం చేసుకోలేక పోయింది. ఆ వెంటనే లైలా మజ్ను సినిమాతో 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. ఆ సినిమా కూడా పెద్దగా గుర్తింపుని తెచ్చి పెట్టలేదు. ఒకవైపు సినిమాల్లో నటిస్తూ మరోవైపు వెబ్ సిరీస్లో నటించడం ద్వారా ఇండస్ట్రీలో కొనసాగాలని ఈమె భావించింది. ఆ సమయంలో వచ్చిన యానిమల్ సినిమా అవకాశం ఈమె కెరియర్ మలుపు తిప్పింది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ కి జోడిగా నటించడంతో ఒకసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. పైగా సినిమాలో ఎక్కువగా రొమాంటిక్ సీన్స్ ఉన్న కారణంగా యూత్ దృష్టిని ఆకర్షించడంలో ఈ అమ్మడు సక్సెస్ అయింది. అందువల్లే బాలీవుడ్ నుంచి ఈమెకి వరసగా ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీ నుంచి కూడా ఈమెకి సినిమా అవకాశాలు వస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. స్పిరిట్ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈమె మరిన్ని సినిమాలు చేస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. స్పిరిట్ సినిమా కోసం ఈమె భారీ పారితోషికం అందుకుంటున్నట్లు సమాచారం అందుతుంది. పాన్ ఇండియా సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న ప్రభాస్ చేస్తున్న మూవీ కావడంతో స్పిరిట్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు సందీప్ వంగా ఈ సినిమాను తన గత చిత్రాలకు ఏమాత్రం తగ్గకుండా తీస్తాడని నమ్మకంను ప్రేక్షకులు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి భారీ స్కేల్ ఉన్న సినిమాలో తృప్తి నటించడం ద్వారా కెరియర్లో చాలా పెద్ద మూవీగా స్పిరిట్ నిలుస్తుంది అనే విశ్వాసం ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఏకంగా 60 లక్షలకు పైగా ఫాలోవర్స్ ని సొంతం చేసుకుంది. వారంతా ఇప్పుడు తృప్తి ని స్పిరిట్ సినిమాలో ఎలా చూస్తామా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ ప్రారంభం అయింది కనుక ఏ క్షణంలోనైనా స్పిరిట్ సినిమాలోని తృప్తి లుక్ రివీల్ అయ్యే అవకాశం ఉంది. దీపికా పదుకొనే వంటి స్టార్ హీరోయిన్ నటించాల్సిన పాత్రలో ఈమె నటిస్తున్న కారణంగా సహజంగానే కాస్త ఒత్తిడి అనేది ఉంటుంది. కాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తన ప్రతిభతో తృప్తిని పూర్తిగా పాత్రలో లీనం అయ్యే విధంగా నటింప చేస్తాడని విశ్లేషకులు అబి,ప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బాలీవుడ్ లోనే కాకుండా ప్రస్తుతం అన్ని సినిమా ఇండస్ట్రీలో కూడా తృప్తి డిమ్రి గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమాలు ఈమె పోషించిన పాత్ర చిన్నదే అయినప్పటికీ చాలా పెద్ద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది అనే విషయం అందరికీ తెలిసిందే. యానిమల్ సినిమా తర్వాత తృప్తి డిమ్రి ఏకంగా 10 సినిమాలను చేసింది. అందులో ఎక్కువ శాతం గ్లామర్ రోల్స్ ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆమె క్రేజీ ఎప్పటికప్పుడు పెరుగుతూ వచ్చింది.

# రెడ్ కలర్ చీరలో మెస్మరైజ్ చేస్తున్న సమంత!





అగ్ర కథానాయిక సమంత గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో, అందంతో ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి, భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాల ద్వారా ఎంత క్రేజ్ అయితే అందుకుందో.. వ్యక్తిగతంగా అన్నే విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. మొదట్లో ప్రముఖ హీరో సిద్ధార్థ్ తో ప్రేమాయణం నడిపిన ఈమె.. ఆ ప్రేమ కొంతకాలం కూడా నిలవలేకపోయింది. ఆ తర్వాత తన తొలి తెలుగు చిత్రం ఏ మాయ చేసావే సినిమాలో హీరోగా నటించిన అక్కినేని వారసుడు నాగచైతన్యతో ప్రేమలో పడింది. దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమించుకున్న ఈ జంట పెద్దలను ఒప్పించి మరీ క్రిస్టియన్ , హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత మజిలీ అంటూ పలు చిత్రాలలో నటించిన ఈ జంట కలిసి పలు కమర్షియల్ యాడ్స్ లో కూడా నటించారు. ఇక వైవాహిక జీవితంలో అన్యోన్యంగా ఉన్న ఈ జంట అనూహ్యంగా విడాకులు ప్రకటించింది. ముఖ్యంగా నాలుగు ఏళ్లకు విడాకులు ప్రకటించడంతో అభిమానులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద సెలబ్రిటీలు కూడా వీళ్లను కలిపే ప్రయత్నం చేసినా కుదరలేదు. తర్వాత మయోసైటీస్ వ్యాధి బారిన పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈమె.. ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడి, ఎట్టకేలకు డిసెంబర్ 1న కోయంబత్తూర్ లోని ఈషా యోగ సెంటర్ సమీపంలో ఉన్న లింగ బైరవి సన్నిధిలో భూత శుద్ధి పద్ధతిలో రెండవ వివాహం చేసుకుంది. ఈ వివాహాన్ని సమంత అధికారికంగా ప్రకటిస్తూ తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా కొన్ని ఫోటోలను కూడా పంచుకుంది. ఇకపోతే ఈరోజు ఆమె స్నేహితురాలు సమంత పెళ్లి వేడుకలకు సంబంధించి..ఎవరూ చూడని కొన్ని ఫోటోలను పంచుకున్నారు. ముఖ్యంగా అందులో సమంత ఎరుపు రంగు చీర కట్టుకొని చాలా క్యాజువల్ లుక్ లో అందంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ చీర కట్టుకున్న ఈమె దీనికి కాంబినేషన్లో రెడ్ కలర్ బ్లౌజ్ తో తన మేకవర్ను ఫుల్ ఫిల్ చేసింది. ముఖ్యంగా జుట్టును బన్ రూపంలో ముడిపెట్టి.. చుట్టూ పూలు పెట్టి చాలా సాంప్రదాయంగా కనిపించింది. ఎరుపు రంగు చీరలో అందరి హృదయాలను దోచుకుంది సమంతా అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలు చూసి కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం సమంత కు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. సమంత విషయానికి వస్తే.. ఒకవైపు హీరోయిన్గా చేస్తూనే మరొకవైపు నిర్మాతగా కూడా తన కెరీర్ ను మొదలుపెట్టింది. ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించిన ఈమె శుభం అనే సినిమాను నిర్మించి, మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో మాయ అనే ఒక చిన్న క్యారెక్టర్ లో నటించి ఆకట్టుకుంది. ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో మా ఇంటి బంగారం అనే సినిమా చేస్తోంది. యాక్షన్ పర్ఫామెన్స్ బేస్డ్ గా వస్తున్న ఈ సినిమాపై ఇప్పుడు సమంత అంచనాలు పెట్టుకున్న విషయం తెలిసిందే. అలాగే బాలీవుడ్లో తన భర్త ప్రముఖ డైరెక్టర్ రాజ్ నిడిమోరు దర్శకత్వంలో వస్తున్న రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ లో కూడా నటిస్తోంది.

# "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు"..

### పూజా హెగ్డే ఆసక్తికర పోస్ట్


### తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన పూజా హెగ్డే

### సోషల్ మీడియాలో చిన్ననాటి త్రోబ్యాక్ ఫొటో షేర్ చేసిన నటి

### తల్లిదండ్రుల అలవాట్లు తనకూ వచ్చాయంటూ ఆసక్తికర క్యాప్షన్

### దళపతి విజయ్ సరసన జన నాయగన్ చిత్రంలో హీరోయిన్


### డేవిడ్ ధావన్ దర్శకత్వంలో మరో భారీ హిందీ ప్రాజెక్ట్



ప్రముఖ సినీ తార పూజా హెగ్డే సోషల్ మీడియా వేదికగా తన తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక ఆసక్తికరమైన 'త్రోబ్యాక్' ఫొటోను పంచుకున్నారు. అందులో పూజా తల్లిదండ్రులు ఒకే గ్లాసులో నుంచి రెండు స్ట్రాలతో జ్యూస్ తాగుతుండగా, చిన్నారి పూజా కూడా స్టైల్ గా అలాగే తాగుతూ కనిపించారు. ఈ ఫొటోను షేర్ చేస్తూ.. "ఆపిల్ పండు చెట్టుకు మరీ దూరంగా పడదు (పిల్లలకు తల్లిదండ్రుల పోలికలే వస్తాయి)" అనే అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇచ్చారు. "హ్యాపీ యానివర్సరీ మామ్ అండ్ డాడ్.. లవ్ యూ ఆల్" అంటూ రెడ్ హార్ట్ ఎమోజీని జతచేశారు. కాగా, పూజా తండ్రి మంజునాథ్ హెగ్డే క్రిమినల్ లాయర్ కాగా, తల్లి లతా హెగ్డే ఇమ్యూనాలజిస్ట్ మరియు వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. ఆమె సోదరుడు రిషబ్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. ఇక తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకునే పూజా.. తాను తిరిగి షూటింగ్ మోడ్‌లోకి వచ్చినట్లు తెలిపారు. వెకేషన్ ముగించుకుని తిరిగొచ్చిన ఆమె, వ్యానిటీ వ్యాన్ నుంచి మిర్రర్ సెల్ఫీని పోస్ట్ చేస్తూ "బ్యాక్ హోమ్ అండ్ బ్యాక్ టు షూట్" అని పేర్కొన్నారు. అయితే ఏ సినిమా షూటింగ్ అనేది మాత్రం వెల్లడించలేదు. సినిమాల విషయానికి వస్తే.. పూజా హెగ్డే దళపతి విజయ్ సరసన 'జన నాయగన్' చిత్రంలో నటించారు. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం విజయ్ చివరి సినిమాగా భావిస్తున్నారు. అలాగే బాలీవుడ్ దర్శకుడు డేవిడ్ ధావన్ రూపొందిస్తున్న రొమాంటిక్ కామెడీ 'హై జవాని తో ఇష్క్ హోనా హై' చిత్రంలో వరుణ్ ధావన్ సరసన నటిస్తున్నారు. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్, మౌని రాయ్, శ్రీలీల వంటి భారీ తారాగణం నటిస్తోంది.

# అందాలతో ఆకట్టుకుంటున్న చికిరి.. రాత్రి వేళల్లో!





: ఈమధ్య కాలంలో హీరోయిన్లు గ్లామర్ తో అభిమానులను కట్టిపడేయడమే కాకుండా తమ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా పలు విషయాలను అభిమా నులతో పంచుకుంటూ ఆకట్టు కుం టున్నారు. అంతేకాదు అప్పుడప్పుడు తమ పాత్రలను ఇలా సోషల్ మీడియా ద్వారానే రివీల్ చేస్తూ ఫాలోవర్స్ ను పెంచు కుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా అందాల తార అతిలోకసుందరి కూతురు నయా అతిలోక సుందరి జాన్వీ కపూర్ సోషల్ మీడియాను ఏ రేంజ్ లో ఉపయోగి స్తోందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా గ్లామర్ తో ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషనల్ కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకోవడానికి సోషల్ మీడియాను అధికంగా ఉపయోగిస్తోంది. మొన్నటి వరకు పరమ్ సుందరి, సన్నీ సంస్కారీకి తులసి కుమారి వంటి చిత్రాలను సోషల్ మీడియా ద్వారా జోరుగా ప్రమోట్ చేసిన ఈమె.. అప్పుడే పెద్ది సినిమాని కూడా ప్రమోట్ చేయడం మొదలుపెట్టింది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తున్న చిత్రం పెద్ది. వచ్చే ఏడాది రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇకపోతే భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి మేకర్స్ ఇప్పటి నుంచే అప్డేట్స్ వదులుతున్న విషయం తెలిసిందే . అందులో భాగంగానే జాన్వి కపూర్ పై రాసిన "చికిరి చికిరి" అనే పాటను విడుదల చేశారు.. నిజానికి లిరికల్ సాంగ్ విడుదల చేస్తారన్నారు కానీ ఏకంగా వీడియో సాంగ్ ని రిలీజ్ చేసేసరికి అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇందులో తన అందాలతో ఆకట్టుకుంది జాన్వి కపూర్..ఇదిలా ఉండగా ఇప్పుడు తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ.." మీ చికిరి" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల విషయానికి వస్తే.. గోల్డెన్ గ్లిట్టర్ కలిగిన వన్ స్లీవ్ లెస్ హ్యాండ్ కలిగిన లెహంగా ధరించిన ఈమె రాత్రి వేళల్లో ఈ గ్లిట్టర్ వెలుగుల్లో తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది. అంతేకాదు మరికొన్ని ఫోటోలలో రెడ్ అండ్ క్రీం కలర్ కాంబినేషన్ లో ఉన్న హెవీ ఎంబ్రాయిడరీ శారీ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా బ్లౌజ్ ను ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్న జాన్వీ.. అందమైన ఆభరణాలు ధరించి మరీ తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ప్రస్తుతం జాన్వీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఏది ఏమైనా తన అందంతో ఆకట్టుకుంటున్న జాన్వీ కపూర్ పెద్ది సినిమాతో సక్సెస్ అందుకోవాలని అభిమానులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

# సూర్య-వెంకీ అట్లూరి చిత్రానికి టైటిల్ ఖరారు..

### ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్

### మూవీ టైటిల్‌గా 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. ఫస్ట్ లుక్ విడుదల

### చిన్నారిని ఎత్తుకున్న సూర్య.. ఆకట్టుకుంటున్న ఎమోషనల్ లుక్

### హీరోయిన్‌గా 'ప్రేమలు' ఫేమ్ మమితా బైజు

### ఈ ఏడాది జులైలో సినిమా విడుదల చేసేందుకు సన్నాహాలు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్ వచ్చేసింది. సూర్య 46వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో సూర్య కళ్లద్దాలు ధరించి, ఓ చిన్నారిని ఎత్తుకుని ఎంతో ప్రేమగా కనిపిస్తున్నారు. బాధ్యతాయుతమైన తండ్రి పాత్రలో ఆయన లుక్ పరిపక్వంగా, భావోద్వేగభరితంగా ఉంది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎమోషనల్ టచ్‌తో ఉన్న ఈ పోస్టర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ లుక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ మూవీలో 'ప్రేమలు' చిత్రంతో పాప్యులర్ అయిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే, ఈ ప్రాజెక్ట్‌లో రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్, భవాని శ్రే వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కుటుంబ నేపథ్యం, బలమైన భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 'లక్కీ భాస్కర్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ సినిమాపై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని జులైలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

ఇరాన్‌పై యుద్ధం... ట్రంప్ నిర్ణయంతో

# అమెరికాలో రాజకీయ దుమారం

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు

దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ట్రంప్ నిర్ణయం

ట్రంప్ పై సెనేటర్ల విమర్శలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సంచలన నిర్ణయంతో మధ్యప్రాచ్యం ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్‌లో పాలన మార్పు లక్ష్యంగా ఆ దేశంపై భారీ సైనిక దాడులకు ట్రంప్ ఆదేశించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ సహా పలువురు ఉన్నతాధికారులు మరణించారు. ఈ పరిణామంతో ఆగ్రహించిన ఇరాన్ తక్షణమే ప్రతీకార దాడులకు దిగడంతో మధ్యప్రాచ్యంలో పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ దాడుల్లో ఇప్పటికే ముగ్గురు అమెరికా సైనికులు మరణించినట్లు సమాచారం.

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అయితే, ఈ దాడుల కోసం అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్ అనుమతి తీసుకోకపోవడం అమెరికాలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. డెమోక్రాట్లతో పాటు సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు కూడా ట్రంప్ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని, చట్టవిరుద్ధ యుద్ధమని వారు ఆరోపిస్తున్నారు.

"ఇది అమెరికా కాంగ్రెస్‌పై జరిగిన దాడి. ఎలాంటి తక్షణ ముప్పు లేనప్పుడు అధ్యక్షుడు చట్టవిరుద్ధంగా యుద్ధం ప్రకటించారు. గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ కాంగ్రెస్‌తో సంప్రదించే నిర్ణయం తీసుకున్నారు" అని కాలిఫోర్నియా డెమోక్రాట్ ప్రతినిధి రో ఖన్నా తీవ్రంగా విమర్శించారు. కెంటకీ రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాసీ, సెనేటర్ రాండ్ పాల్ వంటి వారు కూడా ఈ యుద్ధానికి వ్యతిరేకంగా గళం విప్పారు. యుద్ధం ప్రకటించే అధికారం కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, ఇది 'అమెరికా ఫస్ట్' విధానం కాదని వారు స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యకు వ్యతిరేకంగా ఓటింగ్ జరపాలని, ఇందుకోసం కాంగ్రెస్‌ను తక్షణమే సమావేశపరచాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వారం మధ్యలో దీనిపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. అయితే, స్పీకర్ మైక్ జాన్సన్, సెనేట్ మెజారిటీ లీడర్ జాన్ థూన్ వంటి రిపబ్లికన్ అగ్ర నాయకులు ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించారు. అధ్యక్షుడికి రాజ్యాంగబద్ధంగా ఈ అధికారం ఉందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ తన ప్రతీకార దాడులను ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై విస్తరిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

# ఆరోగ్య బీమా రంగం... చైనా కంటే వెనుకబడి ఉన్న భారత్!

భారత్‌లో 50 శాతం ఇన్సూరెన్స్ సంస్థలే కస్టమైజేషన్ సపోర్ట్ ఇస్తున్న వైనం

చైనాలో ఇది 92 శాతంగా ఉందని ఏయాన్ నివేదిక వెల్లడి

దేశంలో వేగంగా పెరుగుతున్న టెలిహెల్త్ సేవల వినియోగం

అవగాహన లోపం, ధరల విషయంలో ఇంకా సవాళ్లు ఉన్నాయి



భారతదేశంలో హెల్త్ ఇన్సూరెన్స్ రంగం వేగంగా డిజిటలైజ్ అవుతున్నప్పటికీ, క్లయింట్లకు అవసరమైన విధంగా సేవలందిచడంలో (కస్టమైజేషన్) ఇంకా వెనుకబడే ఉందని ప్రముఖ సంస్థ 'ఏయాన్' తన తాజా నివేదికలో వెల్లడించింది. సోమవారం విడుదలైన ఈ నివేదిక ప్రకారం.. 1,000 కంటే ఎక్కువ ఉద్యోగులున్న సంస్థలకు కస్టమైజేషన్ సపోర్ట్ అందించడంలో చైనాలోని 92 శాతం బీమా సంస్థలతో పోలిస్తే, భారత్‌లో కేవలం 50 శాతం సంస్థలు మాత్రమే ముందంజలో ఉన్నాయి.

భారత హెల్త్ ఇన్సూరెన్స్ రంగం కవరేజీని విస్తరిస్తున్నప్పటికీ.. అవగాహన లేకపోవడం, సేవల ప్రమాణాలు, సామాన్యులకు అందుబాటు ధరలు వంటి విషయాల్లో ఇంకా సవాళ్లను ఎదుర్కొంటోందని నివేదిక పేర్కొంది. దీనిపై ఏయాన్ ఏపీఏసీ వెల్బీయింగ్ సొల్యూషన్స్ హెడ్ సూసన్ ఫ్యానింగ్ మాట్లాడుతూ, "భారత హెల్త్ ఇన్సూరెన్స్ మార్కెట్ ప్రస్తుతం అత్యంత కీలక దశలో ఉంది. యజమానులు, ఉద్యోగుల నుంచి అంచనాలు పెరుగుతున్నాయి. ఖర్చులను అదుపులో ఉంచుతూనే, మెరుగైన ఫలితాలను అందించేందుకు బీమా సంస్థలు వినూత్న మార్గాలను ఎంచుకోవాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.

దేశంలో టెలిహెల్త్ సేవలు బాగా విస్తరించాయని, సర్వే చేసిన వాటిలో 83 శాతం బీమా సంస్థలు జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్లు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, ఈ-ప్రిస్క్రిప్షన్ వంటి సేవలను అందిస్తున్నాయని రిపోర్ట్ తెలిపింది. అయితే, వీటి వల్ల అవుతున్న ఖర్చు ఆదా మాత్రం చాలా తక్కువగా (1.1 నుంచి 1.5 శాతం మాత్రమే) ఉందని పేర్కొంది.

అలాగే, 67 శాతం సంస్థలు ఫోన్, ఆన్‌లైన్ ద్వారా ఇంగ్లీష్, హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లోనూ ఎంప్లాయి అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఈఏపీ) సేవలను అందిస్తున్నాయని, అయితే వీటి వినియోగం ఇంకా పెరగాల్సి ఉందని నివేదిక స్పష్టం చేసింది. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత పెరుగుతున్న తరుణంలో, స్థానిక అవసరాలకు తగ్గట్టుగా మార్పులు చేస్తేనే మెరుగైన ఫలితాలు ఉంటాయని సూచించింది.


# చైనా వారిని తినేస్తుంది : కెనడాపై ట్రంప్ ఆగ్రహం

వాషింగ్టన్ : గ్రీన్ ల్యాండ్ పై తాను ప్రతిపాదించిన 'గోల్డెన్ డోమ్' క్షిపణి రక్షణ ప్రాజెక్టును తిరస్కరించినందుకు కెనడాపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా మద్దతుగల భద్రత కంటే.. చైనాతో సన్నిహిత సంబంధాలను పెట్టుకుంటున్నందుకు కెనడాపై ట్రంప్? బెదిరింపులకు దిగారు. 'బీజింగ్ సంవత్సరం లోపు వారిని తినేస్తుంది' అని హెచ్చరించారు. కాగా, గోల్డెన డోమ్ కెనడాను రక్షిస్తుంది. అయినప్పటికీ గ్రీన్ ల్యాండ్ పై గోల్డెన్ డోమ్ నిర్మించడాన్ని కెనడా వ్యతిరేకిస్తుంది. దీనికిబదులుగా వారు చైనాతో వ్యాపారం చేయడానికి సిద్ధపడ్డారు. ఏడాదిలోపే చైనా వారిని తినేస్తుంది అని ట్రంప్ ట్రూత్ సోషల్ పోస్టులో కెనడాను హెచ్చరించారు. జనవరి 17న కెనడా ప్రధాని మార్క్? కార్నీ చైనాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందం కెనడియన్? వ్యాపారాలు, కార్మికులకు మార్కెట్లను తెరుస్తుందని కార్నీ అన్నారు. అమెరికాతో కాకుండా.. చైనాతో వాణిజ్య ఒప్పందాలకు సిద్ధమవడం వల్ల కెనడాపై ట్రంప్? తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది

స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అక్కడి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సిఎం మాట్లాడుతూ౨. ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించామన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, మన జీవన విధానం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలని హితవు పలికారు. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశామన్నారు. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామని చంద్రబాబు చెప్పారు. చెత్త నుంచి కరెంట్? తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయని తెలిపారు. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నామన్నారు. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్? గా తయారు చేశామన్నారు. ఇప్పుడు ఓడిఎఫ్? ప్లస్? దిశగా వెళుతున్నామని చంద్రబాబు అన్నారు.

# ఈక్వెడార్ అడవుల్లో అందాల పక్షి ఆఖరి పోరాటం



అండీస్ పర్వతాల దట్టమైన పొగమంచులో, మేఘాలను తాకే ఎత్తయిన అడవుల మధ్య ఓ అపురూపమైన అందాల జీవి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతోంది. అది ఒక అద్భుతమైన తేనె పిట్ట (హమ్మింగ్ బర్డ్). దాని పేరు 'బ్లాక్?--బ్రెస్టెడ్ పఫ్ లెగ్?'. కేవలం 9 సెంటీమీటర్ల పొడవుండే ఈ చిన్ని పిట్టను చూస్తే ప్రకృతి ఒక అందమైన కళాఖండాన్ని సృష్టించిందా.. అనిపిస్తుంది. ఈక్వెడార్? రాజధాని క్విటోకు చిహ్నమైన ఈ హమ్మింగ్ బర్డ్? (తేనె పిట్ట), ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర స్థాయిలో అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా నిలిచింది.

### ప్రమాదంలో 'చిన్నారి దేవతలు'

ఈ పక్షిని చూడగానే అందరినీ ఆకట్టుకునేది.. దాని కాళ్ల చుట్టూ ఉండే తెల్లటి మెత్తని ఈకలు. అవి చిన్నారి పిట్ట 'నిక్కరు'వేసుకున్నట్లు అనిపిస్తాయి. కాంస్య--పచ్చ రంగులో మెరిసిపోయే రెక్కలతో ఇది అడవిలో ఒక ఎగిరే మణిలా కనిపిస్తుంది. అందుకే దీనిని అండీస్? పర్వతాల 'చిన్నారి దేవత'అని పిలుచుకుంటారు.

### వందల్లో మిగిలిన పక్షులు

దురదృష్టవశాత్తూ, ఈ అందమైన పక్షులు ఇప్పుడు ప్రపంచం మొత్తం మీద కేవలం 150 నుండి 200 లోపు మాత్రమే మిగిలి ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం మనిషి స్వార్థమే.. పశువుల మేత, వ్యవసాయం కోసం అడవులను నరికేయడంతో ఈ పిట్టలకు గూడు లేకుండా పోతోంది. ఇవి సముద్ర మట్టానికి సుమారు 3,500 మీటర్ల ఎత్తులో ఉండే నిర్దిష్టమైన అడవుల్లోనే బతకగలవు. ఆ ప్రాంతాలే ఇప్పుడు వ్యవసాయ భూములుగా మారిపోతున్నాయి.

### ఊపిరి నిలిపే 'యానకోచా రిజర్వ్?'

ఈ పక్షులను కాపాడేందుకు 'జోకోటోకో ఫౌండేషన్?'25 ఏళ్ల క్రితం 'యానకోచా రిజర్వ్?'ను ఏర్పాటు చేసింది. 'మేము కేవలం ఒక పక్షిని మాత్రమే కాదు, ఒక అద్భుతమైన పర్యావరణ వ్యవస్థనే కాపాడుతు న్నాం'.. అని పర్యావరణవేత్త పావలా విల్లాల్బా స్పష్టం చేశారు. ప్రస్తుతం పిచించా అగ్నిపర్వత వాలు ప్రాంతాల్లో ఈ అడవులను మళ్లీ పెంచేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# ఈ మండలి శాంతికేనా!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు తన మనోభీష్టాన్ని నెరవేర్చుకున్నారు. గాజాలో 'శాంతి నెలకొల్పడమే' లక్ష్యంగా 19 సభ్యదేశాలతో 'శాంతిమండలి' ఏర్పాటై నట్టు గురువారం ప్రకటించారు. అర్జెంటీనా మొదలుకొని వియత్నాం, పాకిస్తాన్? వరకూ పోటీ పడి ఇందులో సభ్యత్వం తీసుకోగా, ఈ అర్థరహిత విన్యాసానికి మన దేశందూరంగా ఉండి మంచి పని చేసింది. అమెరికా చిరకాల సన్నిహిత దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, స్వీడన్, స్లొవేనియాలు ఇందులో చేరబోమని ప్రకటిస్తే, మనతోపాటు రష్యా, చైనా, జర్మనీ, యూరోపియన్? యూనియన్ (ఈయూ), సింగపూర్ వగైరాలు తటస్థంగా ఉండి పోయాయి. అమెరికా ప్రత్యక్ష, పరోక్ష సహాయ సహకారాలతో రెండేళ్ల పాటు గాజాలో నరమేధం సాగించిన ఇజ్రాయెల్? సైతం 'తగుదునమ్మా' అంటూఇందులో చేరటం కొసమెరుపు. 'నాకు నోబెల్? శాంతి బహుమతి రాలేదు గనుక, ఇకపై శాంతి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు' అని ప్రకటించిన ట్రంప్, వారం తిరిగేసరికల్లా అంత ర్జాతీయ శాంతిదూత అవతారం ఎత్తడం ఒక వైచిత్రి. భద్రతామండలి తన 70 ఏళ్ల చరిత్రకు కళంకం తెచ్చుకునే విధంగా గత నవంబర్?లో గాజా శాంతికి అగ్రరాజ్యాలు చొరవచూపాలని కోరుతూ ఆమోదించిన తీర్మానాన్ని అడ్డుపెట్టుకుని ట్రంప్? ఈ చర్యకు సాహసించారు. రష్యా, చైనాలు వీటో చేసివుంటే ఆ తీర్మానానికి ఆమోదముద్ర పడేదికాదు. కానీ గైర్హాజరుతో సరిపెట్టి ఈ వైపరీత్యానికి వారూ తోడ్పడ్డారు. దురాక్రమణలు, నరమేధాలు, ఊచకోతలు, సైనిక కుట్రలు తదితరాలను ఎదుర్కొనటానికి అంతర్జాతీయంగా ఆమోదించిన అనేక చట్టాలున్నాయి. వాటిల్లో ఏ చట్టాలు విఫలమైనాయని, ఎలాంటి ప్రయత్నాలు చేసిందని నవంబర్? తీర్మానాన్ని ఆమోదించాల్సి వచ్చిందో భద్రతామండలి చెప్పాలి. గాజాలో అకారణంగా, అన్యాయంగా వేలాదిమందిని హతమారుస్తుంటే, విధ్వంసకాండను కొనసాగిస్తుంటేకంటితుడుపు ప్రకటనలు చేయటం మినహా, ఆ సంస్థ పక్షాన జరిగిన యత్నాలేమీ లేవు. కానీ అకృత్యాలకు పాల్పడినవారికే దాన్ని ఉద్ధరించేందుకు లైసెన్సునిచ్చింది. ఈ'శాంతిమండలి' అమెరికా కోసం కాదు... ఏకంగా ప్రపంచ ఉద్ధరణకేనని దావోస్? లోట్రంప్? ఘనంగా ప్రకటించుకున్నారు. గాజాలో శాంతి నెలకొల్పగానే అది ప్రపంచంలోని ఇతర ఘర్షణలపై దృష్టిసారిస్తుందని కూడా ఆయన చెబుతున్నారు. ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి ఎంతగా విఫలమైనా, వాటికి ఉజ్వలమైన చరిత్ర ఉంది. రెండో ప్రపంచయుద్ధం మానవాళికి తెచ్చిపెట్టిన లాంటి ఉత్పాతం భవిష్యత్తులో ఎన్నడూ సంభవించనీయబోమని వాగ్దానం చేస్తూ అవి ఆవిర్భవించాయి. కానీ ఇప్పుడు పుట్టుకొచ్చిన 'శాంతిమండలి' ట్రంప్? అల్లుడు, రియల్? ఎస్టేట్ వ్యాపారి జేర్డ్ కుష్నేర్ మానసపుత్రిక. 3,000 కోట్ల డాలర్ల వ్యయంతో గాజా సాగరతీరాన కళ్లు చెదిరే భవంతులు, రిక్రియేషన్? క్లబ్?లు, క్యాసినోలు నిర్మించాలని ఆయనగారి తపన. తరతరాలుగా పేదరికంలో మగ్గిన పాలస్తీనియన్లు ఈ అభివృద్ధి చూసి మూర్ఛపోతారని ట్రంప్? చెబుతున్నారు. శాంతిమండలిలో చేరిన నెతన్యాహూ అంతర్జాతీయ క్రిమినల్? కోర్టులో యుద్ధనేరారోపణలు ఎదుర్కొంటున్నారు. స్విట్జర్లాండ్?లో అడుగుపెడితే అరెస్టవుతానని తెలిసి ఈ సంబరానికి దూరంగా ఉండిపోయారు. నిర్మానుష్యమైన తూర్పు జెరూసలేంలోని ఐక్యరాజ్యసమితి సహాయసంస్థ భవనాన్ని బుల్?డోజర్లతో నేలమట్టం చేయించిన మర్నాడే ఆయన 'శాంతిమండలి'లో చేరటం గమనార్హం.

## జాతీయ బాలికా దినోత్సవం

# ఆ స్ఫూర్తి ఆకాశమంత

'జస్ట్ రిటైర్డ్ స్టార్' అంటున్నారు సునీతా విలియమ్స్? అభిమానులు. అరవై సంవత్సరాల సునీత జీవితంలో విలువైన అంతరిక్ష అనుభవాలు ఎన్నో... ఎన్నెన్నో! అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్?ఎస్?) ప్రారంభ రోజుల నుంచి వివిధ మిషన్?ల వరకు... అంతరిక్ష ప్రయాణంలో కీలకమైన ముందడుగులను, మానవులకు అంతరిక్షం ఎలా అందుబాటులోకి వచ్చిందో చూసిన అపురూప కాలానికి సునీత విలియమ్స్? కేంద్రబిందువుగా నిలిచారు. నేడు జాతీయ బాలికా దినోత్సవం. కోట్లాదిమంది బాలికలకు స్ఫూర్తినిచ్చే అపూర్వ శక్తి సునీత విలియమ్స్? జీవితానికి ఉంది. శాస్త్రసాంకేతిక విషయాలే కాదు మధుర గాయకుడు మహ్మద్? రఫీ పాట నుంచి మలబారు అందాల వరకు మాట్లాడే సునీత విలియమ్స్? అంతరంగం ఆమె మాటల్లోనే... బాగా కష్టపడాలనే తపన ఉన్న, సృజనాత్మకత, తెలివితేటలు మూర్తీభవించిన వ్యక్తులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నాకు లభించిన అదృష్టం అని నా భర్త చెబుతుంటారు. అది నిజం. నేను పదవీ విరమణ చేసినప్పటికీ చాలా బిజీగా ఉండడం వల్ల ఆ భావన కలగడం లేదు. నా బాధ్యతలను తదుపరి తరానికి అప్పగించాల్సిన సమయం వచ్చింది.

### అరరే... మిస్సవుతున్నానే!

నాకూ ఫోమో (ఫియర్ ఆఫ్ మిస్సింగ్ ఔట్) ఉంది! ఆర్టెమిజ్? ప్రోగ్రామ్? కింద చేపడుతున్న రాబోయే మూన్? మిషన్? నాకు 'ఫోమో'లాంటిది. చంద్రుడి మీదికి వెళ్లాలని ఎవరికి మాత్రం ఉండదు? అసలు నేను 'నాసా'లో చేరాలనుకోవడానికి ప్రధాన కారణం అదే. అందువల్ల నాకు ఖచ్చితంగా 'ఫోమో' ఉంటుంది. మూన్? మిషన్?లో భాగమైన నా స్నేహితులు అదృష్టవంతులు. వారి ప్రయాణాన్ని చూడడానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను.

### అంతరిక్షం టు లోక సంచారం

ప్రతి ఒక్కరికి తమకు నచ్చిన ప్రదేశం ఒకటి ఉంటుంది. నా విషయానికి వస్తే నాకు అత్యంత ఇష్టమైన ప్రదేశం అంతరిక్షం. మరి ఆ తరువాత? అంతరిక్షం తరువాత భూమిపై ఉన్న అందమైన, అద్భుతమైన ప్రదేశాల గురించి తెలుసుకున్నాను. నా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన సమయం వచ్చేసింది. భారతదేశమంతటా పర్యటించాలనుకుంటున్నాను. ఆ ప్రదేశాలలో కేరళ ఒకటి.

### టాప్ గన్...ఇన్ స్పిరేషన్

ఇన్?స్పిరేషన్? ఎక్కడి నుంచైనా రావచ్చు... అది హాలీవుడ్? అయినా కావచ్చు! అవును... హాలీవుడ్? సినిమా 'టాప్? గన్?' ప్రభావం నాపై ఉండడం వల్లే తొలిసారిగా జెట్?లు నడపాలనుకున్నాను. అయితే నేను హెలికాప్టర్? పైలట్?గా మారాను. ఇరవై ఏళ్ల వయస్సులో టెస్ట్? పైలట్?కు హాజరైన తరువాత, అక్కడ వ్యోమగాములను కలిసిన తర్వాతే వారికి ఉన్న అర్హతలలో కొన్ని నాకు ఉన్నాయనిపించింది. 'ఇది నేను ఎంచుకోవాల్సి దారి' అని అప్పుడే బలంగా అనిపించింది.



### వినాయకుడి ఆశీర్వాదం

నా భారతీయ వారసత్వ సంపదపై నాకు చాలా గౌరవం ఉంది. దానిలో కొంత భాగాన్ని వివిధ రూపాల్లో అంతరిక్షంలోకి తీసుకువెళ్లినందుకు సంతోషంగా ఉంది. గణేష్? ఎప్పుడూ మా ఇంట్లోనే ఉంటాడు. నేను నివసించిన ప్రతిచోటా గణేష్? ఉన్నాడు. అందుకే నాతోపాటు అంతరిక్షంలోకి రావాల్సిందే అనుకున్నాను. ఇక భారతీయ ఆహారం విషయానికి వస్తే... ఎంత తిన్నా తనివి తీరదు. భారతీయ ఆహారం తినబోయే ముందు చాలా ఉత్సాహంగా ఉంటుంది. ఆ ఉత్సాహంతోనే అంతరిక్షంలో నా వెంట కొన్ని సమోసాలు ఉండేలా చూసుకోవాల్సి వచ్చింది!

నమ్మలేదు... కాని అది నిజం!

### నా మొదటి అంతరిక్ష యాత్ర సందర్భంగా...

'భారత్?లోని ప్రజలు నువ్వు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థించారు' అని నాన్న చెప్పినప్పుడు నేను మొదట నమ్మలేదు. 'అలా జరిగే అవకాశం లేదు' అని కూడా అన్నాను. అయితే దినపత్రికలలో వచ్చిన కథనాలు చదివినప్పుడు నాన్న చెప్పింది అక్షరాలా నిజమని తెలుసుకున్నాను. నా స్నేహితురాలు ఒకరు హిమాలయాల్లోని ఒక స్కూల్?లో ఉండేది. ఆమె నాతో... 'నీ ఫోటో స్కూల్?లో ఉంది' అని చెప్పింది. భారతదేశం నన్ను తన కుమార్తెగా స్వీకరించడం నాకు హృద్యంగా, సంతోషంగా అనిపించింది.

### ఎలాంటి పుస్తకాలు ఇష్టమంటే...

నా జీవితంలో శునకాలకు అధిక ప్రాధాన్యత ఉంది. 2017లో గోర్బి (శునకం పేరు) నాకు దూరమైనప్పుడు చాలా బాధపడ్డాను. నేను అంతరిక్షంలో ఉన్నప్పుడు, ఒక కార్గో నౌకలో నాకు ప్రియమైన శునకాల త్రీడీ--ప్రింటెడ్? మీనియేచర్?లను పంపించారు. వాటిని చూసినప్పుడు ఎంతో సంతోషంగా అనిపించింది. పుస్తకాలు చదవడం ఇష్టం. అయితే చిన్నప్పుడు సైన్స్? ఫిక్షన్? పుస్తకాల కంటే జంతువులు, మిస్టీరియస్? కథల పుస్తకాలు ఎక్కువగా చదివే అలవాటు ఉండేది. ఇప్పుడు మాత్రం చరిత్ర, కాల్పనిక చరిత్ర పుస్తకాలు అంటే ఇష్టం. స్లోవేనియన్? సంస్కృతిని పరిచయం చేసే నవల ఒకటి ప్రస్తుతం చదువుతున్నాను.

### బార్ బార్ దిన్ యే ఆయే!

' తన 59 పుట్టిన రోజు సందర్భంగా ప్రముఖ మ్యూజిక్? కంపెనీ 'సారెగామా' నుంచి ప్రత్యేక బహుమతిని అందుకున్నారు సునీతా విలియమ్స్?. లెజెండరీ గాయకుడు మహ్మద్? రఫీ ప్రసిద్ధ పాట 'బార్? బార్? దిన్? యే ఆయే' (ఈరోజు మళ్లీ మళ్లీ రావాలి)తో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసింది. ఆమెకు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేయడానికి సంగీతకారులు, గాయకులతో ప్రముఖ బృందాన్ని ఏర్పాటు చేసింది. 'రండి... అతి పెద్ద ఐకాన్?లతో కలిసి పాడుదాం. అంతరిక్షంలో ఉన్న సునీతా విలియమ్స్?కు మనం అందరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేద్దాం' అనే కాప్షన్?తో ఇన్?స్టాగ్రామ్?లో ఎట్టింది సారెగామా. ' ఆస్ట్రోనాట్?గా సుపరిచితురాలైన సునీతా విలియమ్స్? అథ్లెట్? కూడా..రన్నింగ్, స్విమ్మింగ్, ట్రయాథాన్స్, విండ్?సర్ఫింగ్, స్నో బోర్డింగ్, బౌ హంటింగ్, రాక్? క్లైంబింగ్? అంటే ఇష్టం. స్పేస్?లో మారథాన్? చేసిన తొలి వ్యక్తిగా రికార్డ్? సృష్టించారు. ఇక సంగీతం విషయానికి వస్తే గిటార్? వాయించడంలో సునీత విలియమ్స్?కు ప్రావీణ్యం ఉంది.

లోకల్ గైడ్ తెలంగాణ
జనరల్ న్యూస్
మంగళవారం-03-మార్చి -2026

# రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిసిన శివసేన రెడ్డి




వనపర్తి జిల్లా 02 లోకల్ గ్రేడ్:ఉభయ తెలుగు రాష్ట్రాలలో డిసిసి అధ్యక్షుల కోసం నిర్వహించిన ""సంఘటన సృజన్ అభియాన్"" శిక్షణ శిబిరాన్ని కార్యక్రమాన్ని నిర్విరామంగా పది రోజులపాటు నిర్వహించారు. డిసిసి అధ్యక్షులకు,పార్టీ నాయకుల దిశ నిర్దేశించే ముగింపు కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సోమవారం వికారాబాద్ జిల్లా అనంతగిరి పర్యాటక ప్రాంతంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిభిరంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్ గాంధీనీ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.రాహుల్ గాంధీ, శివసేన రెడ్డితో రాష్ట్రంలో క్రీడా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న క్రీడాంశాలపై, జిల్లాలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం శిక్ష శిబిరంలో సంస్థాగత బలోపేతం, నాయకత్వానికి సంబంధించిన సామర్థ్యాల, బూతు స్థాయి నుండి పార్టీని పటిష్టంగా చేసే దిశగా ఈ యొక్క శిక్షణ శిబిరం ఎంత దోహదపడుతుందన్నీ డిసిసి అధ్యక్షులకు సూచించారు.

## బూర్గుల గ్రామంలో ఎల్ఈడి లైట్ల ఏర్పాటు
## త్వరలో ప్రారంభం కానున్న అంగడి సంత కోసం ఏర్పాట్లు

ఏర్పాటుచేసిన గ్రామ పాలకవర్గం



లోకల్ గ్రేడ్:ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో త్వరలో జరిగే వారపు సంత అంగడి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్న గ్రామ పాలకవర్గం. అందులో భాగంగా సోమవారం బూర్గుల చౌరస్తా నుండి స్కూల్ గేటు వరకు ఎల్ఇడి లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి తో పాటు డిప్యూటీ సర్పంచ్ శివలీల మరియు వార్డు సభ్యులు హరీశ్వర్, కవిత, స్వప్న, తేజశ్రీ, పవన్, కుమార్ సంతోష్ కుమార్, గౌడ్, శేఖర్, సత్యనారాయణ, జంగమ్మ, మాజీ సర్పంచ్ పరశురాం,రాము, పుల్లన్ని జంగయ్య, జంగయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా ట్రాక్టర్ సీజ్



మిడ్జిల్ మర్చి 2(లోకల్ గైడ్ ):అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం మిడ్జిల్ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, మర్చి 2వ తేదీ ఉదయం 6.00 గంటల సమయంలో వద్యాల గ్రామ వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నం. టీఎస్ 05 యు సి 0892 గల ట్రాక్టర్ ను వద్యాల గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న గడ్డాల రంజిత్ తండ్రి భీమయ్య, ను పోలీసులు పట్టుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## గౌడ సంఘం నాయకులు హరిచరణ్ గౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): బుద్వేల్‌కు చెందిన గౌడ సంఘం నాయకులు హరిచరణ్ గౌడ్‌ను మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రి శ్రీనివాస గౌడ్ సోమవారం పరామర్శించారు.కొన్ని రోజుల క్రితం మలేషియా నుంచి తిరిగి ఇండియా కు వస్తున్న క్రమంలో శంషాబాద్ ఎయిర్ పోర్టులో కాలు జారీ క్రింద పడిపోవడంతో కాలికి గాయమైంది. దీంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన గత కొన్ని రోజులుగా బుద్వేల్ లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆయన నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్త విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. హరి చరణ్ గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్ దాస్ గౌడ్, విలేఖరి శివ చరణ్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## హోలీ సందర్బంగా మద్యం దుకాణాల మూసివేతకు ఆదేశాలు

-సైబరాబాద్ పోలీస్ కమిషనర్..డాక్టర్ ఎం.రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హోలీ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మద్యం దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ ఎం.రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 మార్చి 03 (మంగళవారం) ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968 సెక్షన్ 20 ప్రకారం జారీ చేసిన ఈ ఉత్తర్వుల మేరకు కమిషనరేట్ పరిధిలోని వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు మూసివేయ బడతాయి. అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ నిబంధన నుండి మినహాయింపు ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంతర్జాతీయ మహిళల దినోత్సవం వారోత్సవాలలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం

మహిళల భాగస్వామ్యంతోనే మెరుగైన సమాజం నిర్మితమవుతుంది

బాల కార్మికులు లేని గ్రామంగా చేసుకోవాలి

వి రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్




వనపర్తి జిల్లా మార్చి 02 ( లోకల్ గ్రేడ్ )అంతర్జాతీయ మహిళల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి రూరల్ లో నూతనంగా నియమితులైన మహిళా సర్పంచులకు, వార్డు మెంబర్లకు మహిళా సంఘం సభ్యులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సర్పంచులు, వార్డు మెంబర్స్ వారి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. భారతదేశంలో వేధింపుల నుండి రక్షణ కోసం ప్రధానంగా రెండు చట్టాలు ఉన్నాయి: గృహ హింస నిరోధక చట్టం, 2005 పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ నిషేధపరిహార) చట్టం, 2013 (పోష్ యాక్ట్ ). ఇవి శారీరక లైంగిక మానసిక ఆర్థిక వేధింపులను నిషేధించి



బాధితులకు తక్షణ న్యాయం రక్షణ పరిహారం కల్పిస్తాయి.కీలక చట్టాల వివరాలు:గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 2005: ఇది ఇల్లు లేదా కుటుంబ పరిధిలో జరిగే శారీరక మానసిక లైంగిక ఆర్థిక మరియు మాటల ద్వారా జరిగే వేధింపులకు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తుంది. బాధితులు, భార్య సహజీవనం చేస్తున్న మహిళలేదా కుటుంబంలోని మహిళా సభ్యులు.రక్షణ: బాధితులకు తక్షణ సివిల్ పరిహారం రక్షణ ఉత్తర్వులు నివాస హక్కు 60 రోజులలోపు పొందవచ్చు.పని ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టం, 2013 (పోష్ ): ఇది కార్యాలయాల్లో మహిళలకు రక్షణ కల్పిస్తుంది. 10 కంటే ఎక్కువ మంది ఉద్యోగులున్న ప్రతి సంస్థలో తప్పనిసరిగా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసీసీ ) ఉండాలి.లైంగిక వేధింపుల నిర్వచనం: అసభ్యకరమైన తాకడం లైంగిక కోరికలు కోరడం బూతు మాటలు పోర్న్ వీడియోలు చూపించడం పని వాతావరణాన్ని విషతుల్యం చేయడం వంటివి ఇందులో ఉంటాయి.చర్యలు ఫిర్యాదు అందిన 90 రోజులలోపు విచారణ పూర్తి చేసినిందితుడిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారు. వేధింపుల రకాలు శారీరక వేధింపులు: కొట్టడం గాయ పరచడం భౌతిక దాడి,లైంగిక వేధింపులు,అసభ్య కరమైన ప్రవర్తన మాటలు తాకడం లైంగికంగా వేధించడం. మానసిక/ఎమోషనల్ వేధింపులు బెదిరించడం అవమానించడం ఏకాకిని చేయడం.ఆర్థిక వేధింపులు డబ్బులు ఇవ్వకపోవడం, ఆస్తులు లాక్కోవడం ఉద్యోగం చేయనివ్వక పోవడం. సోషల్ వెల్ఫేర్ ఉమెన్ ఎంపవర్మెంట్ డిపార్ట్మెంట్ సహాయం మరియు ఫిర్యాదు: పోలీస్100 లేదా 112 (ఎమర్జెన్సీ ). మహిళా హెల్ప్‌లైన్ 181.పని ప్రదేశంలో ఐసీసీ లేదా లోకల్ కంప్లైంట్స్ కమిటీ (ఎల్సిసి ) ని సంప్రదించాలి. ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేయాలని ప్రజలకు తెలియజేశారు.ఇండియా కోడ్ ఈ చట్టాలు మహిళల గౌరవానికి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ దోషులకు శిక్షలు బాధితులకు పరిహారాన్ని నిర్ధారిస్తాయి. ప్రతి ఒక్కరు కూడా వారి వారి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా బాల కార్మికులు లేని గ్రామంగా నిర్మించాలని సూచించారు. అదేవిధంగా గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, గర్భాధారణకు ముందు ప్రసవానికి ముందు లింగ నిర్ధారణను నిరోధించే చట్టం పోష్ ఆక్ట్ గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, ఎంపీ.డీ.వో రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్జునగుట్టలో గుడుంబా స్థావరలపై పోలీసుల దాడి...

10 లీటర్ల గుడుంబా స్వాధీనం...ముగ్గురిపై కేసు నమోదు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మకాలకు తావులేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా కోటపల్లి పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు.కోటపల్లి ఎస్సై రాజశేఖర్ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం అర్జునగుట్ట గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నిల్వ ఉంచిన ప్రభుత్వ నిషేధిత గుడుంబా,తయారీ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు:ఆకుదారి అనిల్ వద్ద నుండి10లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని,గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300లీటర్ల బెల్లపు పానకాన్ని పోలీసులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు.అదేవిధంగా అట్టేలా మల్లయ్య వద్ద నుండి15 లీటర్లు,ఆకుదారి సదువలి వద్ద నుండి10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతు గ్రామాల్లో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.గుడుంబా వల్ల ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయని,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి అక్రమ తయారీదారులపై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు.ఈ దాడిలో సిబ్బంది బుజ్జి బాబు,మల్లేష్,సాయికృష్ణ,నరేష్ లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనం దుద్దిళ్ల శ్రీపాదరావు..సీపీ డాక్టర్ ఎం.రమేష్

-సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ప్రజాసేవలో శ్రీపాదరావు చూపిన నిబద్ధత, నిరాడంబరత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర స్పీకర్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించిన తీరు ఆదర్శనీయమని కొనియాడారు. సభలో క్రమశిక్షణను కాపాడటంతో పాటు పారదర్శకతకు, ప్రజాస్వామ్య విలువలకు ఆయన పెద్దపీట వేశారని గుర్తుచేశారు. ప్రజాహితమే పరమావధిగా చేసిన సేవలు చిరస్మరణీయమ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, ట్రాఫిక్ డీసీపీ-× రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ ఎడీసీపీ హనుమంతరావు, వెల్ఫేర్ స్టార్స్ ఆర్ఐ అనిల్, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, అకౌంట్స్ విభాగ ప్రతినిధులు, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 02(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ భవనం (ఐడీఓసీకలెక్టరేట్)లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రౌండ్ ఫ్లోర్ లోని కలెక్టరేట్ కార్యాలయ వివిధ విభాగాలు,మొదటి అంతస్తులోని ముఖ్య ప్రణాళిక శాఖ, భూసర్వే మరియు కొలతల శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, ఖజానా శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పరిశ్రమల కేంద్రం, పౌర సరఫరాల శాఖ, ఈ-డిస్ట్రిక్ట్



విభాగం, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పరిపాలన విభాగ తదితర కార్యాలయాలను సందర్శించి అక్కడి అధికారులు, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.కార్యాలయాలలో ప్రజలకు అందిస్తున్న సేవలు, పెండింగ్ ఫైళ్లు, సేవల అమలులో పారదర్శకత, సమయపాలన వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. కార్యాలయాల్లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, హాజరు నమోదు పట్ల క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరిపాలన అధికారి గౌరీ శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకుల పంపిణీ.

నవాబుపేట ఎస్ ఐ విక్రం.



జడ్చర్ల మార్చ్ 2 లోకల్ గైడ్.:వికారాబాద్ జిల్లా నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌడపూర్ మండలం బంగరం పల్లి గ్రామానికి చెందిన నడపముని బాల కిష్టమ్మ (70) సంవత్సరాలు అనే వృద్ధ మహిళ దిక్కుతోచని స్థితిలో జీవనం కొనసాగిస్తున్నది, కాళ్లు కోల్పోయి వృద్ధాప్యంతో పనిచేయలేని పరిస్థితిలో ఉండగా, ఆమె కుమారుడు మానసిక వికలాంగుడిగా ఉండటం వల్ల కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న నవాబుపేట ఎస్ ఐ విక్రమ్ వెంటనే స్పందించి ఆమె నివాసానికి వెళ్లి 5 వేల నగదు సహాయం అందజేయడంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.గతంలో కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎస్ ఐ విక్రమ్ మరోసారి సేవా తత్పరతను నిరూపించారు. ఈ సహాయం కార్యక్రమం పై జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఎస్ఐ విక్రమ్ ని ప్రశంసించారు.

## శిశుమందిర్ పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా రంగుల హోలీ పండుగ వేడుకలు సోమవారం ఉల్లాసభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపుకొని ఒకరికొకరు రంగులు వేసుకొని ఆనందోత్సవాల నడుమ పండుగ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు హోలీ పండుగ సందర్భంగా సాంప్రదాయబద్ధమైన రంగులనే వినియోగించాలని,అదేవిధంగా చెరువులు,కుంటల వద్దకు వెళ్లవద్దని సూచించారు.అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు.

## 2 వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తా.. భీమయ్య..

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 2 వార్డ్ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తామని 2 వార్డ్ కౌన్సిలర్ భీమయ్య అన్నారు. ఆయన సోమవారం ఆర్టిఐ న్యూస్ తో మాట్లాడారు. ఎన్నికల్లో తనను వార్డ్ కౌన్సిలర్గా గెలిపించినందుకు ప్రజలకు ఆయ న కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ లో ఏ సమస్యలు ఉన్నా కూడా వాటిని అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. వార్డ్ అభివృద్ధి కోసం తనకు అందరు కూడా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. తాను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన పదోతరగతి ప్రశ్నపత్రాలు..

ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలుసందర్భంగా సోమవారం పోలీస్ స్టేషన్ కు పదో తరగతి పత్రాలు చేరాయి. మండల కేంద్రంలో మూడు పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 745 మంది విద్యార్థులు ఉన్నారని అలాగే కౌకుంట్ల మండల కేంద్రంలో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 134 విద్యార్థులు ఉన్నారని అదేవిధంగా చిన్న చింతకుంట మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినదని అందులో 533మంది ఉన్నారని సీసీ కుంట ఎంఈఓ దేవరకద్ర ఎంఈఓ మురళీకృష్ణ బలరాం తెలిపారు. పరీక్ష కేంద్రంల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నాగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేట్‌లో సీసీ రోడ్డు పనులపై బీజేపీ ఆందోళన
### -పెండింగ్ పనులు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేట్ డివిజన్‌లో కీలక ప్రాంతాలలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని బీజేపీ హఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఆయన ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ..హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, గంగారాం గ్రామం, సాయి నగర్, హఫీజ్‌పేట్ గ్రామం కుమ్మరి బస్తీ ప్రాంతాలలో సీసీ రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. రోడ్లపై పగుళ్లు ఏర్పడి నడవలేని పరిస్థితి నెలకొనడంతో పాటు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే ప్రధాన రహదారులు కూడా దయనీయ స్థితిలో ఉండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే పలుమార్లు మియాపూర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పనులు ప్రారంభించలేదని, ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని బీజేపీ తరపున డిమాండ్ చేశారు. వినతిపత్రం స్వీకరించిన మియాపూర్ డిప్యూటీ కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, హఫీజ్‌పేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు, సీనియర్ నాయకులు వనమా శ్రీనివాస్ గుప్తా, మోహన్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, టీ.శివ, ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, నాయకులు అశోక్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, అశోక్ కుమార్, హరీష్, చందు, నారాయణ, నరసింహ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల గ్రామంలో ఎల్ఈడి లైట్ల ఏర్పాటు
## త్వరలో ప్రారంభం కానున్న అంగడి సంత కోసం ఏర్పాట్లు
ఏర్పాటుచేసిన గ్రామ పాలకవర్గం





( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో త్వరలో జరిగే వారపు సంత అంగడి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్న గ్రామ పాలకవర్గం. అందులో భాగంగా సోమవారం బూర్గుల చౌరస్తా నుండి స్కూల్ గేటు వరకు ఎల్ఇడి లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులు హరీశ్వర్ సంతోష్ కుమార్ గౌడ్ శేఖర్ సత్యనారాయణ జంగయ్య రాము జంగయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి దశలో చేపట్టే వంద రోజుల ఆరోగ్య సేవల్లో మాతృ, శిశు, వృద్ధులకు అధిక ప్రాధాన్యత నివ్వాలి -
## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.





రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): మొదటి దశలో చేపట్టే వంద రోజుల ఆరోగ్య సేవాకార్యక్రమంలో మాతృ, శిశు, వృద్దులకు అధిక ప్రాధాన్యత నివ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలు, వందరోజుల ప్రత్యేక ఆరోగ్య సేవల కార్యక్రమాలు, జిల్లాలో అమలు జరుగబోతున్న హెచ్ పి వి టీకా కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయ సముదాయంలో కొంగరకలాన్ వద్ద మహిళా ఉద్యోగులు, ఇతరులకు మెగా హెల్త్ క్యాంపు



నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు స్క్రినింగ్ పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు అందించబడతాయన్నారు. అదనంగా జిల్లాలో 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం మొదటి దశలో మాతృ ఆరోగ్యము శిశు ఆరోగ్యము, వృద్ధులు ఆరోగ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ పిల్లల ఆరోగ్య పరీక్షలు, వృద్ధుల అవసరమైన వైద్య సేవలు సమగ్రంగా అందించేందుకు కార్యాచరణ రూపొందించబడినదని తెలిపారు. అలాగే బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హెచ్ పి వి టీకా కార్యక్రమము సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో మహిళల ఆరోగ్యం మెరుగుపడేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు జిల్లా కలెక్టర్ కే చంద్రా రెడ్డి ,జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలిత దేవి పాల్గొన్నారు.

## కుమ్మర జాతరలో పసిపాప మరణానికి కారకులైన దోషులను శిక్షించాలి



పెద్దపెల్లి, మార్చి :2 (లోకల్ గైడ్)తెలంగాణ లో నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో ఫిబ్రవరి 18న ఆలయ దర్శన టికెట్ కోసం తలెత్తిన వివాదంలో అగ్ర కుల భూస్వామ్య శక్తులు జరిపిన దాడిలో రెండు నెలల పసిబిడ్డ ప్రాణాలు కోల్పోవడం అత్యంత హేయమైన చర్య. ఈ ఘటనను విప్లవ రచయితల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. జాతరలో ప్రవేశానికి ఫీజు చెల్లించలేదనే నెపంతో చాకలి గణేష్ కుటుంబంపై రెడ్డి సామాజిక వర్గానికి చెందిన భూస్వామ్య శక్తులు దాడి చేయడం, పసిబిడ్డను తన్నడం, మహిళలను వివస్త్రలను చేసేలా ఈడ్చుకెళ్లడం అగ్రకుల దురహంకారానికి నిదర్శనం.దేశంలో రోజు రోజుకూ కుల వివక్ష పెరిగిపోతోంది. మనుషుల్లో మానవత్వం తగ్గిపోయి మతోన్మాదం, కులోన్మాదం పెరిగిపోతోంది. భారత పాలకవర్గం సమాజాన్ని తిరోగమనం వైపు నడిపిస్తోంది. ఫాసిజం, మతోన్మాదం, కూలోన్మాదం వల్ల ఆదివాసీ, దళిత, బహుజన, మైనారిటీ, పీడిత కులాల ప్రజలకు, మహిళలకు రక్షణ కల్పించటంలో చట్టాలు విఫలం అవుతూనే ఉన్నాయి. ఇటీవలి కాలంలో తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో కుల మత ఉన్మాదం తారాస్థాయికి పోతోంది. సమాజంలో ఆధిపత్య కుల సమీకరణలు, సనాతనం పేరుతో మనువాద ధోరణులను కార్పొరేట్ బ్రాహ్మణీయ ఫాసిజం పెంచి పోషిస్తోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా వీటిని నియంత్రించడం లేదు. విప్లవ, ప్రగతిశీల ఉద్యమాలు నడిచిన చోట, దళిత చైతన్యం వికసించిన చోట ఇటువంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఐక్యత ఉద్యమాలతో ఎదుర్కోకపోతే ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులు కోల్పోవలసి వస్తుంది. ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై ఈ దాడిని ఖండించండి . బ్రాహ్మణీయ మనువాద, దొర భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా సామాజిక, విప్లవ ఉద్యమాల చారిత్రిక అనుభవాల నుండి ప్రజాస్వామిక సంస్కృతిని అభివృద్ధి చేద్దాం. ఫాసిజానికి వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడుదాం. దోషులను హత్యా నేరం కింద అరెస్టు చేసి శిక్షించాలి. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలి బాలసాని రాజయ్య కన్వీనర్ఉమ్మడిజిల్లా కరీంనగర్ విప్లవ రచయితల సంఘం

## మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, మార్చి- 02: (లోకల్ గైడ్)మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో డిసిపి రాంరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల 1994-95వ విద్యా సంవత్సర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్నేహ బంధాన్ని పెంపొందిస్తుంది

రిటైర్డ్ ఎంఈఓ వెంకటయ్య



వికారాబాద్,లోకల్ గైడ్, మోమిన్ పేట్ మార్చి 2 : పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో స్నేహపూర్వక బంధాలు బలపడి వారి వారి జీవితంలో స్నేహితులతో వెలుగులు నిండిపోయి ఒకరి సహకారం ఒకరి కంది జీవితం సాఫీగా సాగుతుందని మాజీ ఎంఈఓ వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్ లో 1994 -95 విద్యా సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి వారి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఉపాధ్యాయులే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటిల్ వేసిన గురువులని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఒక ఉపాధ్యాయుడు ఉంటారని వారిని గుర్తు చేసుకొని వారు సూచించిన చక్కటి మార్గంలో నడుచుకోవాలని తెలిపారు. విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో వారి స్నేహ సంబంధాలు నిలిచిపోవద్దని జీవిత కాలంలో ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా జీవనం సాగిస్తే అన్ని విధాలుగా సుఖసంతోషమైన జీవితాలు ముందుకు సాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్ వీరన్న బక్కప్ప రమేష్ రెడ్డి చంద్రశేఖర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు సమయం పొడిగించాలని వినతి.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లాలో పత్తి సాగు ఆలస్యం అయినందుకు రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు సమయాన్ని మరో 15 రోజులు పొడిగించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ కోరారు.ఈ మేరకు సోమవారం కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కు ఆయన వినతి పత్రం అందజేసారు.ఆరుగాలం కష్టపడి పత్తి సాగు చేసిన రైతులు వారి పంటను అమ్ముకోవడానికి సమయం పొడిగించినట్లయితే వారికి మేలు చేసిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట పలువురు జిల్లా బిజెపి నాయకులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు (హక్కీపేట్ కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ) లో 202627 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థుల ఎంపికలను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్విద్యార్థినీ విద్యార్థులు తమ మొబైల్ ఫోన్ ద్వారా లేదా కంప్యూటర్ ద్వారా తేదీలు: ఈ నెల 4వ తేదీ వరకు ్స్రంర్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని వెల్లడించారు. మండల స్థాయి ఎంపికలు, ఇతర వివరాల కోసం సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించవలెనన్నారు. మండల స్థాయిలో ఎంపిక ప్రక్రియ ఈనెల 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మండల విద్యాధికారి పర్యవేక్షణలో ఎంపికలు చేయబడతాయన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయికి అర్హులు అవుతారన్నారు. జిల్లా స్థాయిలో ఈ నెల నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, ఎల్.బి. నగర్ లో ఉంటాయన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా ఈ పోటీల్లో పాల్గొనవలెనన్నారు. ఏప్రిల్ 27 తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో మే 1వ తేదీ వరకు జరిగే ఈ క్రీడాల్లో జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులనే రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా క్రీడాల యువజన అధికారి ఆధ్వర్యంలో ఎస్ స్వర్ణలత ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అర్హతలు (నాలుగో తరగతి కొరకు)వయస్సు: 8 నుండి 9 సంవత్సరాల మధ్య ఉండాలి జనన తేది: 01.09.2017 నుండి 31.08.2018 మధ్య జన్మించి ఉండాలిఅవసరమైన ధృవపత్రాలుజనన ధృవీకరణ పత్రం ఆధార్ కార్డుకుల ధృవీకరణ పత్రంప్రోగ్రెస్ కార్డు / స్కూల్ బోనాఫైడ్పాస్‌పోర్ట్ సైజు ఫోటోలునిర్వహించు పరీక్షలుఎత్తు, బరువు కొలత 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్‌స్టాండింగ్ బ్రాడ్ జంప్800 మీటర్ల రన్6ఐ10 మీటర్ల షటిల్ రన్‌మెడిసిన్ బాల్ త్రోవర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్

## బీసీ రక్షణ చట్టం తేవాలి..
## పెద్దపల్లి జిల్లా జేఏసీ వైస్ చైర్మెన్ కొండి సతీష్ డిమాండ్




పెద్దపల్లి,, మార్చి 2:(లోకల్ గైడ్)బీసీలకు రక్షణ చట్టం తేవాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు.తెలంగాణాలో రోజు రోజుకు బీసీలపై సామాజిక దాడులు, బహిష్కరణలు, వేధింపులు, హత్యలు, అఘాయిత్యాలు ఎక్కువ అయ్యాయని కొండి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకుగాను బీసీ రక్షణ చట్టం రూపొందించి, రాష్టంలో అమలు చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఇటీవలనల్గొండ జిల్లాలో చోటుచేసుకున్న అనాగరిక చర్య, ఎలక్షన్లలో కిడ్నాప్ లు, బెదిరింపులు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ బీసీ అభ్యర్థి కిడ్నాప్, జనరల్ స్థానాల్లో పోటి చేసిన బీసీ అభ్యర్థులకు బెదిరింపులు, మొన్న కుమ్మర మల్లన్న జాతరలో పసికందు హత్య తదితర ఘటనలను చూస్తే బీసీలకు రక్షణ లేకుండా పోయిందానిపిస్తుంది. అందుకే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలాగా, బీసీ రక్షణ చట్టం అమలు చేసేలా ఉద్యమాలు రూపొందిస్తామని తెలిపారు. పక్క రాష్టం ఆంధ్రప్రదేశలో బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని, తెలంగాణలో కూడా బీసీ రక్షణ చట్టం చేసి, బీసీలకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ పత్రిక ప్రకటనలో కోరారు.

## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,అదేవిధంగా వృద్ధులైన కళాకారులకు పింఛన్లు,హెల్త్ కార్డ్స్ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన కళాకారులకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుంట చంద్రశేఖర్ కోరారు.ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే బడ్జెట్లో కళాకారులకు కొంత శాతం కేటాయించి,ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు కేటాయించిన విధంగా రిజర్వేషన్ కల్పించాలని,వృత్తి కళాకారులకు డిపిఆర్ఓ ద్వారా జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు కల్పించాలని కోరారు.సాంస్కృతిక సారధిలో పనిచేస్తున్న కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించి,పర్మినెంట్ చేయాలని సూచించారు.వినతి పత్రం అందజేసిన వారిలో మిట్టపల్లి పౌల్,గంగా రామ్,బియ్యాల ఉపేందర్,బబ్బర్ రాజేందర్,చొప్పదండి కిషన్,మిట్టపల్లి మల్లేష్,బొంకూరి రామచందర్,రవి,పుష్ప,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ రాడగంబాల బస్తికి చెందిన ఇప్ప భారతి,స్వామి దంపతుల కుమార్తె వైద్యానికి 52వేల రూపాయల చెక్ ను జనహిత సేవా సమితి సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు నెలలు నిండక ముందే పాప జన్మించి ఊపిరితిత్తుల సమస్యతో ప్రాణాపాయ స్థితిలో మంచిర్యాలలోని అవని పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతుదని,ప్రైవేటు ఉద్యోగం ద్వారా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి వైద్య ఖర్చులు ఆర్థిక భారం కావడంతో 4రోజుల చిన్నారిని కాపాడేందుకు జనహిత సేవా సమితి ద్వారా దాతల నుండి విరాళాలు సేకరించి సమకూరిన నగదును చెక్కు ద్వారా కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్ద మనసుతో 4రోజుల ఆ చిన్నారిని కాపాడేందుకు మేము సైతం ఉన్నామంటు అతి తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో సహకారం అందించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి,ఉపాధ్యక్షులు హనుమాండ్ల రమాదేవి,శ్రీనివాస్,కందుల రాజన్న,సహాయ కార్యదర్శులు బియ్యాల గణేష్,గుమ్ముల చందు గౌరవ సలహాదారులు సింగతి తిరుమల్,పూదరి నగేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు గాజుల కైలాష్,మోటపలుకుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499